Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక








సంపుటి : 26 | సంచిక : 129 | హైదరాబాద్ | బుధవారం 01 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## ఎల్పీజీ సరఫరా పెంపునకు

# కేంద్రానికి లేఖ రాస్తాం

రోజూ 202 టన్నులకు..
అందుబాటులో 147 టన్నులే


మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 31 (ప్రజాతీర్పు) :**

వాహనాలకు ఎల్పీజీ సరఫరాలో ఏర్పడ్డ సంక్షోభాన్ని నివారించేందుకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హార్దిప్‌సింగ్ పురీకి లేఖ రాస్తానని, తెలంగాణకు సరఫరా పెంచాలని కోరతామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నౌక రాకల ఆలస్యంతోనే ఎల్పీజీ కొరత నెలకొందన్నారు. ఈ సమస్యపై ప్రధాన ఎల్పీజీ సరఫరాదారులతో సోమవారం సచివాలయంలో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ కలెక్టర్ హరిచందనతోపాటు ఐఓసీఎల్, గోగ్యాస్, టోటల్ ఎనర్జీలతోపాటు సూపర్ గ్యాస్ తదితర సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. గ్యాస్ కొరత నివారణకు ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్ వంటి ప్రభుత్వరంగ

- మిగతా 2వ పేజీలో





# ఇద్దరు మంత్రులు అవుట్!

## మొదటి వారంలోనే మంత్రివర్గ విస్తరణ

### ఇద్దరు లేదా ముగ్గురికి అవకాశం?.. అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్

బరిలో పలువురు ఎమ్మెల్యేలు

అజార్ పరిస్థితి ఏమిటో?

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

తెలంగాణలో ఇద్దరు మంత్రుల పదవులు తప్పించే యోచనలో కాంగ్రెస్ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల వివాదంలో చిక్కుకున్న ఓ మంత్రిని తొలగించాలని ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అదే క్రమంలో మరో మంత్రినీ తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. వీరి స్థానంలో కొత్త వారిని తీసుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని సమాచారం. ఈ విషయాన్ని ఆయన కాంగ్రెస్ పెద్దల వద్ద ప్రస్తావించగా, వారు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

**ముచ్చటగా మూడోసారి..**

2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గాన్ని సమతుల్యం చేయడానికి ఇప్పటికే ఒకసారి విస్తరించగా, ఇప్పుడు మూడోసారి విస్తరణకు రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం. 2025 జూన్‌లో జరిగిన తొలి విస్తరణలో ముగ్గురు కొత్త మంత్రులు ప్రమాణస్వీకారం చేయడంతో మంత్రివర్గ సంఖ్య 15కు చేరింది. ఇప్పుడు ఏప్రిల్ తొలి లేదా రెండో వారంలో మరోసారి విస్తరణ ఖాయమనే ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఈసారి విస్తరణ కేవలం కొత్త వారికి అవకాశం కల్పించడమే కాకుండా, ప్రస్తుత మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు ఉండబోతున్నాయని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఒకరు లేదా ఇద్దరు మంత్రులను తప్పించే అవకాశం

- మిగతా 2వ పేజీలో



## కాంగ్రెస్..

# రాజకీయ రాబందు

### పశ్చిమాసియా పరిణామాలపై రాజకీయ పాకులాట

### వదంతులతో ప్రజల్లో భయాందోళనల సృష్టి: మోదీ

థరాడ్/గాంధీనగర్: కాంగ్రెస్ పార్టీ రాజకీయ రాబందులా వ్యవహరిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం ప్రజల్లో భయాందోళనలు సృష్టించడానికి పశ్చిమాసియా పరిణామాలను వాడుకుంటోందని మండిపడ్డారు. ఆ ఉద్రిక్తతలు మనపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. మంగళవారం గుజరాత్‌లోని వావ్ థరాడ్ జిల్లా నానీ గ్రామంలో మోదీ పర్యటించారు. రూ. 19,806 కోట్ల విలువైన అభివృద్ధి

- మిగతా 2వ పేజీలో



# దద్దరిల్లిన ఇస్ఫహాన్

### ఇరాన్‌లో అణుకేంద్రం, ఆయుధ నిల్వలున్న ప్రాంతంపై బంకర్‌బస్టర్లతో విరుచుకుపడిన అమెరికా

### కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ ప్రతి దాడి

### మరింత ఉగ్రరూపం దాల్చిన పశ్చిమాసియా

### శాంతి ప్రణాళిక రూపొందించిన చైనా, పాక్

దుబాయ్, ఇంటర్నెట్ డెస్క్: పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇరాన్ ప్రధాన అణుక్షేత్రాలున్న ఇస్ఫహాన్‌పై అమెరికా మంగళవారం భారీగా దాడులు చేసింది. దీంతో ఆకాశంలో భారీ అగ్నిగోళం కనిపించింది. ఇస్ఫహాన్‌లో ఆయుధ నిల్వలున్న ఓ డిపోపై 2వేల పౌండ్ల బంకర్ బస్టర్‌లతో అగ్రరాజ్యం దాడి చేసింది. దీంతో అక్కడ భారీగా మంటలు

- మిగతా 2వ పేజీలో

# యుద్ధాన్ని ఆపాలి.. ఆ గడ్డి మందును నిషేధించాలి



### కేంద్రం చొరవ చూపాలంటూ తీర్మానాలను ప్రవేశపెట్టిన భట్టి, తుమ్మల.. ఏకగ్రీవంగా ఆమోదించిన అసెంబ్లీ

**హైదరాబాద్, మార్చి 31 (ప్రజాతీర్పు) :**

పశ్చిమాసియాలో యుద్ధాన్ని ఆపడానికి.. ప్రపంచశాంతిని నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో సోమవారం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అలాగే గడ్డి మందుగా పిలిచే పారాక్వాట్‌ను శాశ్వతంగా నిషేధించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కూడా అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. యుద్ధానికి సంబంధించి భట్టి విక్రమార్క తీర్మానాన్ని చదివి వినిపించారు. గల్ఫ్ దేశాల్లో దాదాపు 90 లక్షల మంది భారతీయులు నివసిస్తున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గమనంలో ఉంచుకోవాలని కోరారు. యుద్ధాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇదీ తీర్మానం..: 'పశ్చిమాసియాలో మొదలైన యుద్ధం అనేక రూపాంతరాలు చెంది ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేస్తోంది. యుద్ధంలో అమాయకులు దాదాపు 4 వేల మంది మరణించారు. యుద్ధాన్ని ఆపకపోతే ప్రపంచ భవిష్యత్ ఆందోళనకరంగా మారుతుంది. మూడో ప్రపంచయుద్ధానికి కూడా దారితీయవచ్చు. యుద్ధాన్ని ఆపడానికి.. ప్రపంచశాంతిని నెలకొల్పడానికి భారత ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలి'.

కలుపు మొక్కలను నాశనం చేసేందుకు రైతులు వినియోగిస్తున్న పారాక్వాట్ ముందు

- మిగతా 2వ పేజీలో

## గులాబీల్లో గుబులు..

# కాంగ్రెస్‌లో కలవరం



### ఇద్దరూ సొంత పార్టీలపైనే తిరుగుబావుట

- బీఆర్ఎస్ టార్గెట్‌గా కవిత కొత్త పార్టీ
- రేవంత్‌పైనే గురి పెట్టిన జీవన్‌రెడ్డి
- గెలుపోటములు డిసైడ్ చేసేది వీరేనా?
- రాజకీయాలను వేడెక్కిస్తున్న నేతలు

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

తాటిపర్తి జీవన్‌రెడ్డి.. కల్వకుంట్ల కవిత.. ఈ రెండు పేర్లు ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను టెన్షన్ పెడుతున్నాయి. ఈ ఇద్దరు నాయకులు నిన్నటి వరకు ఆయా పార్టీల్లోనే ఉండగా, ఇప్పుడు వారి టార్గెట్ సొంత పార్టీలే. సీనియర్ నేత అయిన జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌తో 4 దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకున్న ఆయన త్వరలో ఏదో ఒక రాజకీయ పార్టీలో చేరి..హస్తం పార్టీకి వ్యతిరేకంగా పని చేయబోతున్నారు. ఇప్పటికే పోరుబాట ప్రకటించారు. ఇక కవిత బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి చాలా రోజులు అవుతుఇంఇ. త్వరలో రాజకీయ పార్టీ ప్రకటన చేసేందుకు రెడీ అవుతున్నారు. ఆమె గులాబీ పార్టీ టార్గెట్‌గానే అడుగులు వేస్తున్నారు. సొంత పార్టీలపైనే గురి పెట్టిన ఈ నాయకులు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారారు.

**ఆ పార్లమెంట్ స్థానం నుంచే..**

జీవన్‌రెడ్డి, కల్వకుంట్ల కవిత ఇద్దరూ నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో కీలక నేతలు. కవిత అక్కడి నుంచి ఓసారి ఎంపీగా గెలిచారు. మరోసారి ఎంపీగా ఓడిపోయారు. ఆ తర్వాత రెండుసార్లు స్థానిక సంస్థల కోటాలో

- మిగతా 2వ పేజీలో



## యుద్ధానికి

# త్వరలో తెర!

### సన్నిహితులతో ట్రంప్ వ్యాఖ్యలు?

### హార్ముజ్ నుంచి చమురు తెచ్చుకోండి

### నాటో దేశాలపై అధ్యక్షుని ఆగ్రహం

వాషింగ్టన్: ఇంటా బయటా తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో ఇరాన్‌పై యుద్ధానికి వీలైనంత త్వరగా తెర దించేందుకే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. తన సన్నిహితులతో ఆయన తాజాగా ఈ మేరకు పేర్కొన్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ నివేదించింది. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ తక్షణం తెరవాల్సిందేనని కొన్నాళ్లుగా అధ్యక్షుడు పట్టుబడుతుండటం

- మిగతా 2వ పేజీలో



# పొంగులేటిని బర్తరఫ్ చేయండి

## గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు భారాస వినతి

### మైనింగ్ అక్రమాలపై సిటింగ్ జడ్జితో విచారణ చేయించాలని విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 31 (ప్రజాతీర్పు) :**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు భారాస ఫిర్యాదు చేసింది. ఆయనను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, మైనింగ్ అక్రమాలపై హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ చేయించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నేతృత్వంలో హరీశ్‌రావు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గవర్నర్‌తో వారి భేటీ గంటకు పైగా కొనసాగింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ 'పొంగులేటికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేశాం. హిమాయత్‌సాగర్ పరిధిలో, ఓఆర్ఆర్ పరిధిలో నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ మైనింగ్ చేస్తున్న విషయాన్ని తెలియజేశాం. ఎలాంటి అనుమతులు లేకుండా రెండు సంవత్సరాలుగా నిరాటంకంగా రూ.వందల కోట్ల ప్రజా సంపదను రెవెన్యూ మంత్రి కుటుంబం కొల్లగొడుతోందని వివరించాం. ఈ అంశాన్ని శాసనసభలో లేవనెత్తి, మంత్రిపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తే.. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సభ నుంచి సస్పెండ్ చేసిన విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లాం. ముఖ్యమంత్రే హోంశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నందున సీఐడీ విచారణతో న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో కూడిన సభా సంఘాన్ని

- మిగతా 2వ పేజీలో

# బర్తరఫ్ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

లేదా, ఇండిపెండెంట్ జ్యుడిషియల్ విచారణ కావాలని శివప్రతాప్ శుక్లాను కోరాం. అన్ని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటానని గవర్నర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం దిగిరాకపోతే ప్రజాక్షేత్రంలో ఎండగడతాం. బాధితులకు న్యాయం జరిగేదాకా, అక్రమ మైనింగ్ ఆగే వరకు పోరాటం చేస్తాం. ఎవరు అడిగినా విచారణకు ఆదేశిస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి మాట మార్చి, పొంగులేటి పైన విచారణ చేయకుండా వెనక్కిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేస్తే అమృత్ కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, సింగరేణి, హిల్ట్ పాలసీ.. ఇలా దాదాపు 14 అంశాల పైన ఆధారాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి పొంగులేటిపై చర్యలు తీసుకొని చిత్తశుద్ధి నిరూపించుకోవాలి' అని కేటీఆర్ వెల్లడించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో మధుసూదనాచారి, సబితారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, సునీతారెడ్డి, కోవ లక్ష్మి, ఎల్.రమణ, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### గన్‌పార్కులో భారాస ఎమ్మెల్సీల నిరసన

నారాయణగూడ, న్యూస్‌టుడే: మంత్రి పొంగులేటి మైనింగ్ వ్యవహారంపై సభాసంఘం వేయాలి లేదా హైకోర్టు సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని భారాస ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద వారు నిరసన తెలిపారు. ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, తక్కెళ్లపల్లి రవీందర్, సురభి వాణీదేవి, తాతా మధు, పోచంపల్లి శ్రీనివాస్, నవీన్‌రెడ్డిలు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఎమ్మెల్సీలు పాదయాత్రగా శాసనమండలికి వెళ్లారు.

# దద్దరిల్లిన ఇస్ఫహాన్

(మొదటి పేజీ తరువాయి)

చెలరేగాయి. అటు పర్షియన్ గల్ఫ్‌లో కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ దాడికి పాల్పడింది. తమకు సహకరించని దేశాలు సొంతంగా చమురు ఏర్పాట్లు చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హూంకరించారు. మరోపక్క-కాస్త ముందుగానే యుద్ధాన్ని ఆయన ఆపేస్తారని సంకేతాలు వెలువడుతున్నాయి. తాజా దాడి వీడియోను 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ పోస్టు చేశారు. మరోవైపు పశ్చిమాసియాలో శాంతికి వీలుగా దాడుల్ని తక్షణం ఆపాలని చైనా, పాకిస్థాన్ ప్రతిపాదించాయి.

### అగ్రరాజ్యానికి షాకిస్తున్న దేశాలు

ఇరాన్‌పై యుద్ధం కొనసాగిస్తోన్న అమెరికాకు కొన్ని దేశాలు షాక్ ఇస్తున్నాయి. యుద్ధంలో పాల్గొనే అమెరికా విమానాలకు తమ గగనతలాన్ని మూసివేయడానికి ఇటలీ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రసార మాధ్యమాలు వెల్లడించాయి. ఇటీవల స్పెయిన్ సైతం ఇదే తరహా ప్రకటన చేసింది. ఇరాన్‌పై దాడుల్లో జోక్యం చేసుకోవడానికి ఈయూ దేశాలు ఇష్టపడటం లేదు. సిసిలీలోని తమ కీలక వైమానిక స్థావరాన్ని అమెరికా విమానాలు ఉపయోగించుకోవడానికి అనుమతి నిరాకరిస్తున్నట్లు ఇటలీ ప్రకటించింది. పశ్చిమాసియాకు వెళ్లే ముందు సిసిలీలోని వైమానిక స్థావరంలో బాంబర్ విమానాలను నిలపడానికి ఇటలీ అనుమతిని అమెరికా కోరినట్లు మీడియా వర్గాలు వెల్లడించాయి.

### హర్మూజ్ తెరవకుండానే యుద్ధ ముగింపునకు ట్రంప్ సిద్ధం!

ఇరాన్‌తో యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' కథనాన్ని ప్రచురించింది. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవకపోయినా, ప్రస్తుత సైనిక చర్యలను ముగించేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారని అమెరికా అధికారుల్ని ఉటంకిస్తూ వెల్లడించింది. హర్మూజ్‌ను బలవంతంగా తెరిపించే ప్రక్రియకు తాము అనుకున్న 4 నుంచి 6 వారాల గడువు కంటే ఎక్కువ సమయమే తీసుకుంటుందని అమెరికా అంచనా వేసిందని తెలిపింది. ఇప్పటికే 30వ రోజుకు చేరుకున్న యుద్ధాన్ని మరింత పొడిగించకుండా ముగించాలని యోచిస్తున్నట్లుగా పేర్కొంది. ఇరాన్ నౌకాదళం, క్షిపణి నిల్వలను బలహీనపరచడాన్ని అమెరికా ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని తెలిపింది. ఈ లక్ష్యాలు సాధించిన తర్వాత యుద్ధాన్ని తగ్గిస్తూ, దౌత్యపరంగా ఒత్తిడి తీసుకురావాలని ట్రంప్ యోచిస్తున్నారని, హర్మూజ్‌ను వెంటనే తెరవడానికి సైనిక చర్యలు చేపడితే యుద్ధం మరింత కాలం కొనసాగాల్సి వస్తుందని అమెరికా అంచనా వేసిందని చెప్పింది. అందుకే ఆ బాధ్యతను యూరప్, గల్ఫ్ దేశాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలిస్తోందని వెల్లడించింది.

### మా దగ్గర కొనండి.. లేదంటే హర్మూజ్ దాటి తెచ్చుకోండి: ట్రంప్

ఇరాన్‌పై దాడులకు సహకరించని మిత్రదేశాలపై మండిపడిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్- ఆ దేశాల ముందు రెండు ఐచ్ఛికాలు ఉంచారు. అవి తమ నుంచి చమురును కొనుగోలు చేయాలని, లేదంటే హర్మూజ్‌ను దాటి సరకు తెచ్చుకోవాలని తెగేసి చెప్పారు. చమురు ధర పెంపుతో నిరుత్సాహపడిన దేశాలూ ఇలాగే చేయాలన్నారు. కొన్ని దేశాలు వాటిపనిని అవి చేయకపోతే వాటి అణు ఇంధన కర్మాగారాల సంగతి తాను చూడాల్సి వస్తుందని చెప్పారు. ఇజ్రాయెల్ వైపు వెళ్లాల్సిన సైనిక విమానాలను ఫ్రాన్స్ అనుమతించడం లేదని, ఇరాన్ వంటి నరహంతక దేశం విషయంలో సహాయనిరాకరణ చేస్తున్న ఆ దేశాన్ని గుర్తుపెట్టుకుంటామని హెచ్చరించారు.

### మా దృష్టి యురేనియం నిల్వలపైనే: నెతన్యాహు

ఇరాన్‌పై అమెరికాతో కలిసి నిర్వహిస్తున్న ఆపరేషన్ ఇప్పటికే సగం దూరం దాటిపోయిందని, లక్ష్య సాధన దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. టెహ్రాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను స్వాధీనం చేసుకోవడంపైనే ఇప్పుడు దృష్టి సారించామని ఆయన ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇరాన్ సైనిక, అణు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలపై ఇప్పటికే కోలుకోలేని దెబ్బకొట్టామని చెప్పారు. "వాళ్లు అణ్వాయుధాలను తయారు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. వాటిని అమెరికా నగరాలపై వినియోగించే సామర్థ్యాన్ని కూడా పెంచుకుంటున్నారు. ఆ పర్యవసానాన్ని నివారించడమే యుద్ధం ముఖ్య ఉద్దేశం" అని నెతన్యాహు స్పష్టంచేశారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను బయటకు తరలించాల్సిందేనని ట్రంప్ పేర్కొన్నట్లు స్పష్టం చేశారు. ఆపరేషన్ ఎప్పుడు ముగుస్తుందన్న విషయంపై నెతన్యాహు స్పష్టమైన సంకేతాలు ఇవ్వలేదు.

### భూగర్భ కేంద్రానికి ఇరాన్ యురేనియం

తాజా దాడులకు కొద్దిసేపటి ముందే ఇరాన్ సుమారు 540 కిలోల యురేనియంను 18 కంటెయినర్లలో ఇస్ఫహాన్‌లో ఓ భూగర్భ కేంద్రానికి తరలించినట్లు ఉపగ్రహ దృశ్యాలు వెల్లడిస్తున్నాయి. తమతో ఒప్పందం కుదుర్చుకోకపోతే ఆ దేశంలో భారీ విధ్వంసాన్ని సృష్టిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇక్కడ భారీఎత్తున దాడులు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా దుబాయ్ తీరంలో కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. చెలరేగిన మంటలు కాసేపటి తర్వాత అదుపులోకి వచ్చాయి. నౌక నుంచి చమురు బయటకు రాలేదని అధికార వర్గాలు తెలిపాయి. అమెరికా తయారుచేసిన రీపర్ డ్రోన్‌ను ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు కూల్చివేసినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియాలో ఉన్న అమెరికా బలగాలు 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' లక్ష్యాల సాధనపై ప్రధానంగా దృష్టి సారించాయని శ్వేతసౌధం పత్రికా వ్యవహారాల కార్యదర్శి కరోలిన్ లీవిట్ స్పష్టం చేశారు. భూతల దాడుల గురించి ప్రశ్నించగా, ట్రంప్ ఇప్పటివరకు అలాంటి అవకాశాన్ని పూర్తిగా ఖండించడానికి నిరాకరించారని చెప్పారు. ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో దక్షిణ లెబనాన్‌లో ఐరాస శాంతి పరిరక్షకుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంపై ఐరాస భద్రతామండలి అత్యవసరంగా సమావేశమైంది. తమ దేశానికి చెందిన మూడు చమురు నౌకలు హర్మూజ్ జలసంధిని దాటి రాగలిగాయని చైనా తెలిపింది. దీనికి సహకరించిన దేశాలకు కృతజ్ఞతలు తెలిపింది. చైనా నుంచి ఇలాంటి ప్రకటన రావడం ఇదే తొలిసారి. అమెరికా ఆంక్షలున్నా చైనామాత్రం ఇరాన్ నుంచి భారీగా చమురు దిగుమతి చేసుకుంటోంది.

### ఐదు అంశాలతో శాంతి మంత్రం

పశ్చిమాసియాలో ఘర్షణలకు తెరదించడానికి చైనా, పాకిస్థాన్ ఐదు అంశాల ప్రతిపాదనను తెరపైకి తెచ్చాయి. తమ దేశానికి వచ్చిన పాక్ విదేశాంగ మంత్రి మొహమ్మద్ ఇశాక్ దార్‌తో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సమావేశమైనప్పుడు ఇది తెరపైకి వచ్చింది. తుర్కియే, ఈజిప్టు, సౌదీ అరేబియా విదేశాంగ మంత్రులతో తాను జరిపిన చర్చల గురించి దార్ వివరించారు.

# ఇద్దరు మంత్రులు అవుట్!

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్న వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల వివాదాల్లో చిక్కుకున్న ఓ మంత్రిపై వేటు పడే అవకాశముందని, అదే సామాజిక వర్గానికి చెందిన మరో నాయకుడికి అవకాశం కల్పించే దిశగా అధిష్టానం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా లంబాడ సామాజిక వర్గానికి ఈసారి ప్రాధాన్యత దక్కే అవకాశం ఉందన్న చర్చ గట్టిగా వినిపిస్తోంది. మంత్రివర్గ విస్తరణకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో కీలక చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. పార్టీ హైకమాండ్ కూడా ఈ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో ఎమ్మెల్యేల మధ్య పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో పర్యటిస్తూ తమకు మంత్రి పదవి ఇవ్వాలని లాబీయింగ్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణకు చెందిన ఇద్దరు మంత్రులపై వేటు పడే అవకాశం ఉందన్న వార్తలు మరింత ఆసక్తి రేపుతున్నాయి. ఎవరు పదవి కోల్పోతారు, ఎవరికి అవకాశం దక్కుతుంది, ఏ శాఖల్లో మార్పులు జరుగుతాయి అన్నది ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది.

### అజహర్‌కు మళ్లీ అవకాశం

మంత్రిగా కొనసాగుతున్న అజారుద్దీన్ ఇప్పటి వరకు ఏ సభలోనూ సభ్యుడు కాదు. ఆయన వచ్చేనెల 30 లోపు ఏదైనా సభలో సభ్యుడు కావాలి. అయితేనే ఆయన పదవి ఉంటుంది. నాలుగు నెలల కిందటే.. కేబినెట్ ఆమోదించి గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అజారుద్దీన్‌ను నామినేట్ చేసింది. ఐతే బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో కేసు వేసింది. దీంతో అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ ఫైల్‌ను గవర్నర్ పెండింగ్‌లో పెట్టారు. ఈ మధ్యే విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. మరోసారి గవర్నర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే.. హైకోర్టుకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో అజారుద్దీన్ మంత్రి పదవి విషయంలో ఏం జరగబోతుందనే ఆసక్తి కనిపిస్తోంది. అయితే, కాంగ్రెస్ కొత్త గవర్నర్‌కు మరోసారి ప్రతిపాదన పంపేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ గవర్నర్ కూడా ఫైల్ పెండింగ్‌లో పెడితే, అజారుద్దీన్ చేత రాజీనామా చేయించి.. కేబినెట్ విస్తరణలో మరోసారి అవకాశం కల్పించాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

## గులాబీల్లో గుబులు..
# కాంగ్రెస్‌లో కలవరం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీ అయ్యారు. ఆమెకు ఈ నియోజకవర్గ పరిధిలో మంచి పరిచయాలు ఉన్నాయి. అక్కడున్న అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో అంతో ఇంతో పట్టుంది. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌తో పాటు, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని సింగరేణి ఏరియాల్లో అనుచరగణం ఉంది. గతంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా కూడా పనిచేశారు. దీంతో ఇందూరుతో పాటు కరీంనగర్, ఆదిలాబాద్‌లో కవిత ప్రభావం ఉండే అవకాశం ఉంది. ఇక జీవన్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం జగిత్యాల నుంచే కొనసాగుతూ వస్తోంది. 9 సార్లు జగిత్యాల నుంచి పోటీ చేసి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు జీవన్‌రెడ్డి. ఓసారి నిజామాబాద్ ఎంపీ క్యాండిడేట్‌గా, రెండుసార్లు కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆయన బలమైన నాయకుడు. పలు నియోజకవర్గాల్లో జీవన్‌రెడ్డికి రాజకీయ శిష్యులు, అనుచరులు, విస్తృతమైన పరిచయాలు ఉన్నాయి.

### గెలుపోటములను డిసైడ్ చేస్తారా?

మొన్నటివరకు కాంగ్రెస్ కోసం పనిచేసిన జీవన్‌రెడ్డి ఇప్పుడు ఆ పార్టీని ఓడించి తీరాలని కసి మీదున్నారు. ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డి టార్గెట్‌గా బాణాలు వదిలిన జీవన్‌రెడ్డి జనం బాట పేరుతో..కాంగ్రెస్‌పై విమర్శల దాడిని పెంచే అవకాశం ఉంది. ఇక మొన్నటివరకు బీఆర్ఎస్‌లో ఉండి..ఇప్పుడు సొంత రాజకీయ పార్టీ పెట్టుకునేందుకు రెడీ అవుతున్న కవిత..కారు పార్టీని ఓడించి తన బలమేంటో చూపించాలని మొండి పట్టుదలతో ఉన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో కవితకు ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి నేతలతో పరిచయాలు ఉన్నాయి. రాజకీయ సమీకరణలు మారిన నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలు రాజకీయ ప్రత్యర్థులు అవడమే కాదు..రెండు ప్రధాన పార్టీల గెలుపోటములను డిసైడ్ చేసేందుకు దేనికైనా రెడీ అంటున్నారు. అయితే కవిత బలమేంటో మున్సిపల్ ఎన్నికల్లోనే తేలిపోయిందని బీఆర్ఎస్ భావిస్తుంది. పలు నియోజకవర్గాల్లో తమ ఓటు బ్యాంకును చీల్చడం తప్ప..కవిత పోటీ చేస్తే కూడా గెలిచే అవకాశాలు లేవనేది గులాబీ పార్టీ అంచనా. ఇటు జీవన్‌రెడ్డి విషయంలో కాంగ్రెస్ సీరియస్‌గా రియాక్ట్ కాలేదు. ఆయన ఘాటైనా విమర్శలు చేసినా..జీవన్‌రెడ్డి సీనియారిటీ, సిన్సియారిటీని దృష్టిలో పెట్టుకుని..హస్తం పార్టీ లీడర్లు పెద్దగా స్పందించడం లేదు. కానీ ఆయన ఫీల్డ్‌లో దిగి హస్తం పార్టీ నేతలపై వ్యాఖ్యలు చేస్తే మాత్రం..ఎన్నికల నాటికి జీవన్‌రెడ్డిపై కూడా కాంగ్రెస్ నేతలు రివర్స్ అటాక్ చేసే అవకాశాలు లేకపోలేదు. ఏదైనా అటు జీవన్‌రెడ్డి, ఇటు కవిత నిజామాబాద్ ఎంపీ సీటులో బలమైన నేతలుగా ఉన్నారు. పైగా ఇద్దరి టార్గెట్ రెండు ప్రధాన రాజకీయ శక్తులు. జీవన్‌రెడ్డి అధికార కాంగ్రెస్‌ను ఓడించి తనకు జరిగిన అవమానాన్ని ఓవర్ కమ్ చేయాలని కసి మీదున్నారు. ఇక కారు పార్టీని ఓడించి బలమైన నాయకురాలిగా ప్రూవ్ చేసుకోవాలని కవిత తాపత్రయ పడుతున్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంగా స్టేట్ పాలిటిక్స్ హీటెక్కే అవకాశం కనిపిస్తోంది. రివేంజ్ పాలిటిక్స్‌లో భాగంగా అటు జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌ను ఓడించి పైచేయి సాధిస్తారా? లేక బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి రాకుండా చేసి కవిత తన బలమేంటో చూపిస్తారా? అనేది చూడాలి.

# త్వరలో తెర!

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. దాన్ని తెరిచినా, తెరవకపోయినా యుద్ధాన్ని మాత్రం ముగించేస్తానని ఆయన చెబుతున్నట్టు ఆ వార్తా సంస్థ తెలిపింది. "యుద్ధాన్ని 4 నుంచి 6 వారాలు మాత్రమే సాగించాలని ముందే నిర్ణయించుకున్నాం. హర్మూజ్ కోసం పట్టుబడితే పోరు మరిన్ని రోజులు కొనసాగేలా ఉంది. కనుక మన ప్రధాన లక్ష్యాలైన ఇరాన్ నావికా దళాన్ని, దాని క్షిపణి నిల్వలను పూర్తిగా నేలమట్టం చేసి యుద్ధానికి త్వరగా తెర దించేస్తా" అని ట్రంప్ చెప్పుకొచి?చనట్టు పేర్కొంది. మరోవైపు సౌదీ, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ వంటి గల్ఫ్ దేశాలు మాత్రం ఇరాన్ పూర్తిగా ఓడేదాకా యుద్ధాన్ని కొనసాగించా ల్సిందిగా అమెరికాను కోరుతున్నట్టు అసోసియేటెడ్ ప్రెస్ పేర్కొంది!

### నాటో దేశాలపై గుర్రు

ఇరాన్‌పై యుద్ధంలో తమతో కలిసి రావడం లేదంటూ నాటో భాగస్వామ్య దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గుర్రుగా ఉన్నారు. 'మీకు కావాల్సిన చమురును మీరే సమకూర్చుకోండి' అంటూ సోషల్ మీడియా పోస్టులో వాటిపై ఆక్రోశం వెళ్లగక్కారు. "మీకోసం మీరు ఎలా పోరాడాలో నేర్చుకోండి. అమెరికా మీకిక ఏ మాత్రమూ సాయం చేయబోదు. మీరూ మాకు సాయానికి రాలేదు కదా! చమురు కావాలంటే మీకు రెండే మార్గాలున్నాయి. మా దగ్గర పుష్కలంగా ఉన్న నిల్వల నుంచి కొనుక్కోవడం. లేదంటే సాహసం చేసి హోర్మూజ్ వద్ద ఇరుక్కున్న మీ చమురు నౌకలను విడిపించుకోవడం" అంటూ బ్రిటన్, ఫ్రాన్స్ తదితర దేశాలకు సలహా ఇచ్చారు! ముఖ్యంగా అమెరికా యుద్ధ విమానాలను తన గగనతలం గుండా వెళ్లేందుకు ఫ్రాన్స్ అనుమతించలేదంటూ మండిపడ్డారు.

## ఎల్పీజీ సరఫరా పెంపునకు
# కేంద్రానికి లేఖ రాస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలు సరఫరాను పెంచాలని కోరారు. 'ఆటోలకు రోజువారీగా 202 టన్నుల గ్యాస్ అవసరమైతే.. అంతర్జాతీయ సంక్షోభంతో రోజుకు 147 టన్నులే అందుబాటులో ఉంటోంది. ఆటో ఎల్పీజీ సరఫరాలో 75% వాటా ప్రైవేటు సంస్థలదే ఉంది. ప్రభుత్వరంగ సంస్థలు మెరుగైన సరఫరా చేస్తున్నాయి. ఐటీసీఎల్ మాత్రమే రోజూ 35 టన్నులు సరఫరా చేస్తోంది. హైదరాబాద్‌లో 116, ఓఆర్ఆర్ లోపల, వెలుపల 27తో కలిపి మొత్తం 143 ఎల్పీజీ ఔట్‌లెట్లు ఉంటే.. అందులో 23 పనిచేయడం లేదు. ప్రైవేటు సంస్థలు కృష్ణపట్నం, మహారాష్ట్రలోని జైగఢ్, ముంబయిలతోపాటు తమిళనాడు లోని టర్మినళ్ల నుంచి బల్క్ ఎల్పీజీని సేకరిస్తున్నాయి' అని ఉత్తమ్ తెలిపారు.

## యుద్ధాన్ని ఆపాలి..
# ఆ గడ్డి మందును నిషేధించాలి

(మొదటి పేజీ తరువాయి)

మానవాళికి, పర్యావరణ పరిరక్షణకు ముప్పుగా మారిందని మంత్రి తుమ్మల ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని వినియోగిస్తున్నప్పుడు పీల్చడం వల్ల రైతులు, రైతుకూలీలు చర్మ, శ్వాస సమస్యల బారినపడుతున్నారన్నారు. వివిధ సమస్యలతో కొందరు ఆత్మహత్యకు సిద్ధమై ఆ మందును తాగుతున్నారన్నారు. ఆ మందు తయారీ, దిగుమతి, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని.. అందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. స్విట్జర్లాండ్‌లో తయారవుతున్న ఆ మందును ఇప్పటికే 70 దేశాలు నిషేధించాయన్నారు. రాష్ట్రంలో ఈ మందు తాగి సంవత్సరానికి 2వేల మంది మృత్యువాత పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో 60-90 రోజులపాటు నిషేధించేందుకు ప్రభుత్వానికి అధికారం ఉందని, శాశ్వతంగా నిషేధించాలంటే అది కేంద్రం చేతుల్లోనే ఉందన్నారు. వ్యవసాయాధికారుల ప్రిస్క్రిప్షన్ ఉంటేనే ఈ మందును అమ్మాలని నిబంధనపెట్టినా ఆగడం లేదన్నారు. శాశ్వతంగా దీన్ని నిషేధించాలని కేంద్రాన్ని కోరారు.

# కాంగ్రెస్.. రాజకీయ రాబందు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులు ప్రారంభించారు. ఖేడ్‌బ్రహ్మ--హిమ్మత్‌నగర్--అసర్వా రైలుకు పచ్చజెండా ఊపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మోదీ ప్రసంగించారు. "కాంగ్రెస్ పుకార్లు వ్యాప్తి చేస్తోంది. ప్రజలు పెట్రోల్ బంకుల వద్ద, గ్యాస్ ఏజెన్సీ ముందు క్యూ కట్టేలా చేస్తోంది. కాంగ్రెస్ నేతలు విచ్ఛిన్న రాజకీయాల్లో నిమగ్నమయ్యారు. పరిస్థితులు అదుపు తప్పితే దాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడానికి కాంగ్రెస్ కాచుకొని ఉంది" అని దుయ్యబట్టారు.

### ఇంధన భారం పడకుండా చర్యలు

పలు దేశాలు యుద్ధం, అశాంతి, అస్థిరతలో కూరుకుని ఉంటే భారత్ మాత్రం సుస్థిరత, ఐక్యతను ప్రదర్శిస్తోందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. పశ్?చమాసియా యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధనం కొరత పెరిగిందని గుర్తుచేశారు. ఇంతటి సంక్షోభంలోనూ మన బలమైన విదేశాంగ విధానం, పౌరుల సమష్టి కృషితో ప్రతికూల పరిస్థితిని విజయవంతంగా నియంత్రిస్తున్నామని తెలిపారు. యుద్ధం వల్ల ప్రపంచమంతటా ఇంధనం ధరలు 10 నుంచి 15 శాతం పెరిగాయన్నారు. ఈ భారం మన ప్రజలపై పడకుండా చర్యల చేపటినట్లు వెల్లడించారు.

### శాంతి, అహింస సందేశం

ప్రపంచ అస్థిరత, అశాంతి మంటల్లో చిక్కుకున్న నేటి తరుణంలో సామ్రాట్ సంప్రాతి మ్యూజియం శాంతి, అహింస సందేశాన్ని ఇస్తోందని ప్రధాని మోదీ అన్నారు. గుజరాత్ రాజధాని గాంధీ నగర్ సమీపంలో శ్రీమహావీర్ జైన్ ఆరాధన కేంద్రం ప్రాంగణంలో నిర్మించిన ఈ మ్యూజియాన్ని ఆయన ప్రారంభించారు. ఈ మ్యూజియం వారసత్వం, సందేశం మన దేశానికే కాకుండా మొత్తం మానవాళికి ఎంతో ఉపయోగకరమని చెప్పారు.

### విశ్వసనీయ సరఫరాదారు భారత్

గుజరాత్‌లోని సనంద్‌లో కేనెస్ సెమీకాన్ కంపెనీ ఆధ్వర్యంలోని సెమీకండక్టర్ ప్లాంట్‌ను మోదీ ప్రారంభించారు. సెమీకండక్టర్లలో మనదేశం విశ్వసనీయ సరఫరాదారుగా మారిందని చెప్పారు. "21వ శతాబ్దం పలు సవాళ్లు తెచి?చంది. సంఘర్షణల వల్ల ప్రపంచ సప్లై చైన్లు ప్రభావితమయ్యాయి. రాబోయే దశాబ్దాల్లో సాంకేతికత, ఇంధన భద్రతకు మాప్రభుత్వం బలమైన పునాది వేస్తోంది" అని వివరించారు.

## చందమామా వస్తున్నాం.. సిద్ధమైన నాసా!

మనిషిని చంద్రుడి మీద కాలుమోపేలా చేసిన అలనాటి అపోలో ప్రయోగాలు 1972లో ముగిశాయి. ఆ తర్వాత తిరిగి అక్కడికి మనుషులను పంపేందుకు నాసా ప్రయత్నించడం ఇదే మొదటిసారి. అర్టెమిస్-2 యాత్రలో ముగ్గురు అమెరికన్లు, ఒక కెనడావాసి పాలుపంచుకుంటున్నారు. వీళ్లు చందమామపై కాలు మోపరు గానీ సుదూరం నుంచే జాబిల్లిని చుట్టి వస్తారు. ఈ క్రమంలో రోదసిలో ఇప్పటివరకూ మనుషులెవ్వరూ వెళ్లనంత దూరానికి వెళ్లటం గమనార్హం. అర్టెమిస్-2 మిషన్ ప్రధాన ఉద్దేశం- జాబిల్లి యాత్రకు నిర్దేశించిన రాకెట్, వ్యోమనౌకలోని కీలక వ్యవస్థల పనితీరును మదించడం. అర్టెమిస్-2 మిషన్‌ను ఫ్లోరిడాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగిస్తారు. వాతావరణ పరిస్థితుల వంటివన్నీ అనుకూలిస్తే నేడే (ఏప్రిల్ 1న) ఇది రోదసిలోకి అడుగిడనుంది. ప్రయోగానంతరం ఎస్ఎల్ఎస్ రాకెట్‌లోని ఎగువ దశ నుంచి ఒరాయన్ క్యాప్సూల్ వేరవుతుంది. మొదటి 24 గంటల సేపు అది పుడమికి చేరువగానే ఉంటుంది. వ్యోమనౌకలోని అన్ని వ్యవస్థలూ సక్రమంగా పనిచేస్తున్నాయా అన్నది నిర్ధారించుకునేందుకు వ్యోమగాములు అవసరమైన పరీక్షలు నిర్వహిస్తారు. ఒరియాన్‌లోని జీవనాధార వ్యవస్థ, చోదక, నేవిగేషన్, కమ్యూనికేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలిస్తారు. సుదూర రోదసి యాత్రకు వ్యోమనౌక సన్నద్ధతను సమీక్షిస్తారు. వ్యోమనౌకలోని వ్యవస్థల తనిఖీ పూర్తయ్యాక ఒరాయన్‌లోని చోదక వ్యవస్థ.. కీలక ఇంజిన్ ప్రజ్వలన చేపడుతుంది.



## కువైట్ చమురు నౌకపై ఇరాన్ దాడి

కువైట్: గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను తీవ్రతరం చేసింది. కువైట్‌కు చెందిన ఓ చమురు ట్యాంకర్‌పై భారీ దాడి చేసింది. ఈ దాడిని కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ధృవీకరించింది. దుబాయ్ పోర్టు వద్ద ఉన్న 'అల్ సల్మీ' అనే భారీ ముడిచమురు నౌకపై ఇరాన్ డ్రోన్‌తో దాడికి దిగింది. భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఇందులో ఉన్న 24 మంది సిబ్బంది సురక్షితంగానే ఉన్నారని, ఎవరికీ ప్రమాదం జరగలేదని అధికార వర్గాలు ధృవీకరించాయి. కాగా దాడి సమయంలో ట్యాంకర్ నిండా చమురు ఉండడంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ చమురు సముద్ర జలాల్లో కలిసే ప్రమాదం ఉందని కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. రెస్క్యూ సిబ్బంది అత్యంత కష్టంమ్మీద మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

## రోడ్ల అభివృద్ధికి నిధులు రూ. 247కోట్లు మంజూరు చేయండి: ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్, మర్చి 31 (ప్రజా తీర్పు):**

మెదక్ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లో రోడ్ల పునరుద్ధరణ కోసం నిధులు మంజూరు చేయాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి విన్నవించారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాల రోడ్లకు గాను 91 కిలోమీటర్ల మేరా 247 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు అందజేసినట్లు ఎమ్మెల్యే రోహిత్ రావ్ తెలిపారు. పాపన్నపేట మండల కేంద్రం నుండి పెద్ద శంకరం పేట ఉత్లూరు వరకు, కొడపాక నుండి నార్సింగ్ వరకు రోడ్డు మరమ్మతుకు నిధుల మంజూరు, ముద్దాపూర్ కు వెళ్లే రోడ్డు మరమ్మతుకు, పట్టణంలో రోడ్డు నిర్మాణంకు, మండలం ఖాజాపూర్ మీదుగా మిరుదొడ్డి వరకు రోడ్డు మరమ్మతు, టీ మందాపూర్ నుండి ఖాజాపూర్ మీదుగా శంకరంపేట వరకు రోడ్డు మరమ్మతు కోసం నిధులు మంజూరు చేసి ప్రజలకు రవాణా సదుపాయం మెరుగుపరిచేలా చూడాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 31**



మంగళవారం మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు. ఇటుక, కంకర, బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్ల లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు. గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకెపి సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని అన్నారు. దశలవారిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, హౌసింగ్ పిడి ప్రసాద్, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## వైద్యాధికారుల ఆకస్మిక తనిఖీ

**రామడుగు, మార్చి 31 (ప్రజాతీర్పు ప్రతినిధి):**

రామడుగు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కరీంనగర్ అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ సుధా రాజేంద్ర, డీపీఎం (ఎయిడ్స్ కంట్రోల్ యూనిట్) సురేందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలోని సేవలను సమీక్షిస్తూ పలు కీలక అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌పీవీ టీకా కార్యక్రమంలో వారు ప్రత్యక్షంగా పాల్గొని, టీకా ప్రయోజనాలపై పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాలికల ఆరోగ్య రక్షణలో ఈ టీకా ప్రాముఖ్యతను వివరించారు. అలాగే కుష్ఠు వ్యాధి (లెప్రసీ) సర్వే నివేదికలను పరిశీలించిన అధికారులు, అనుమానాస్పద లక్షణాలు ఉన్న ప్రతి వ్యక్తికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. హెచ్ఐవీ, సిఫిలిస్ వంటి వ్యాధుల నిర్ధారణకు ల్యాబ్ పరీక్షలు విస్తృతంగా చేయాలని స్పష్టం చేశారు. ఆరోగ్య మహిళా స్క్రీనింగ్ కార్యక్రమం అమలు విధానం, నమోదైన కేసులు, అందిస్తున్న చికిత్సలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు మెరుగుపర్చేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్శనలో రామడుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గ్రీష్మన్య, ఎంఎల్ హెచ్‌పీ డాక్టర్ భాగ్యశ్రీ, సిహెచ్‌ఓ వెంకటేశం, సూపర్వైజర్ పవన్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రశాంత్, ఏఎన్ఎంలు సునీత, ఆగమకుమారి పాల్గొన్నారు.



## ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**(గుండేటి రాజు, ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 31**

రిజర్వేషన్ అభ్యర్థులు లేక ఖాళీగా ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను క్యారీ ఫార్వర్డ్ చేయకుండా వెంటనే భర్తీ చేయాలని పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ స్కూల్ అసిస్టెంట్ (.సోషల్ ) గవర్నమెంట్ హై స్కూల్ కాజీపూర్ జగిత్యాల గారి ఉద్యోగ విరమణ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని వారు కోరారు అనంతరం మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ గారి సేవల ను కొనియాడారు లతీఫ్ గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ ఆఫీజ్ మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రహీం జమైతే ఇస్లామీ హిందూ జగిత్యాల జిల్ల అధ్యక్షులు షోయబ్ ఉల్లాక్ ఉపాధ్యాయలు శ్రీనివాస్ ఖతిబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




## విశ్రాంత జీవితం ఆనందమయం కావాలి

కళాశ్రీ అధినేత గుండేటి రాజు...

**(గుండేటి రాజు, ప్రజాతీర్పు జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్) మార్చి 31.**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మార్కెట్ యందు గల శ్రీ శ్రీనివాసంజనేయ భవానీ శంకర దేవాలయంలో పని చేస్తున్న ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ మేడిపెల్లి రాజన్న పద్మావతి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అయిన అది వయసుకు మాత్రమే అని మనసుకు ఉండదని, విశ్రాంత జీవితం ఆరోగ్య ఆనందమయం కావాలిని పేర్కొన్నారు. అనంతరం రాజన్న పద్మావతి లకు వేద పండితుల ఆశీర్వదాం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ ఈ ఓ సురేందర్, బ్రహ్మశ్రీ రుద్రంగి గోపాలకృష్ణ, శేషి, గౌరిశెట్టి రాజు, లవకుమార్, గౌరిశెట్టి దేశాయి, మంచాల గోపాల్, రాగి వెంకటేశం, గోలి శ్రీనివాస్, బొడ్ల రాజు, మెడిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెరక యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాస్

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 31**



మంగళవారం స్థానిక భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్ పెరిక పల్లి లో జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు బొడ్డు బుచ్చన్న, యూత్ అధ్యక్షుడు మీసా వేణు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొడ్డు లక్ష్మణ్ గంగ సాగర్ ఆధ్వర్యంలో జిల్లా యూత్ అధ్యక్షున ఎన్నిక జరిగింది. జిల్లా యూత్ గౌరవ అధ్యక్షుడిగా చిరుత శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మరియు కార్యవర్గం సభ్యులు కలిసి శు భాకాంక్షలు తెలియజేసినారు.



## టీబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమం

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 31**

మంగళవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా క్షయవ్యాధి ప్రోగ్రాం అధికారి డా. సుధాకర్ నాయక్ మరియు స్థానిక షంషీర్ నగర్ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా. సుచరిత అక్కడ హాజరైన పేషెంట్ లతో మాట్లాడారు. క్షయ వ్యాధి నివారణ కై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా, అనుమానించాలన్నారు, క్షయవ్యాధి వ్యాప్తి చెశీదకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని దీంట్లో భాగంగా పోస్టర్లని అవగాహన కొరకు విడుదల చేసి ఆసుపత్రి ముందు ఆవిష్కరించారు. మరియు అక్కడ ఉన్న పేషెంట్లతో,సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు, ఎక్స్ రే పరీక్ష ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు.సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ శిబిరంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సత్తయ్య, హెల్త్ ఎడ్యుకేటెడ్ ఆఫీసర్ శ్రీనివాస్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు మురళి,మహేందర్ ఫార్మసిస్ట్ సమత, డివిజన్ క్షయవ్యాధి సూపర్ వైజర్ శ్రీపెల్లి శశికాంత్, క్షయవ్యాధి హెల్త్ విజిటర్ గంగన బోయిన వెంకటేశం,ఏ ఎన్ ఎం ఎస్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ పోలీసులు, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

- పాల్గొన్న ట్రాఫిక్ ఎస్ఐ రాజు,స్థానిక సర్పంచ్ రెడ్డవేణి పరశురాములు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మార్చి 31 :**

?వేములవాడ అర్బన్ గ్రామీణ మండలం, సంకెపల్లి స్టేజీ వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు,మంగళవారం రోజున ట్రాఫిక్ పోలీసులు, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో... హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ రాజు, సర్పంచ్ రెడ్డవేణి పర్శరాములు వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనదారులు వేగ నియంత్రణ పాటించి, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.




## వృద్ధాశ్రమాన్ని సందర్శించిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**రామడుగు, మార్చి 31 (ప్రజాతీర్పు ప్రతినిధి):**

రామడుగు మండలంలోని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు సామాజిక బాధ్యతను చాటుతూ వెలిచాల గ్రామంలోని స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మానవతా విలువలు, కుటుంబ బంధాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పిల్లలు తమ తల్లిదండ్రులను ఎలా సంరక్షించుకోవాలి, పెద్దలను ఎలా గౌరవించాలనే అంశాలపై ఉపాధ్యాయులు వివరించారు. వృద్ధుల జీవిత అనుభవాలు, వారి సమస్యలు తెలుసుకున్న విద్యార్థులు వారికి తోడ్పాటుగా ఉండాలని సంకల్పించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవాభావం, పెద్దల పట్ల గౌరవం పెంపొందించేందుకు దోహదపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు సుజాత, పద్మ, తిరుపతి రెడ్డి, రాజేశం, స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కరీంనగర్ లైన్స్ క్లబ్ ఔదార్యం

- ఇస్లాంనగర్ పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభం

**(వకులాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చి 31**

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని మొగిలిపాలెం పరిధి ఇస్లాంనగర్ పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభించారు. అలాగే పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేకుర్తిలోని డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి హాజరయ్యారు. సీనియర్ సభ్యుడు ప్రకాశ్ హోల్లా, ఐ హాస్పిటల్ ట్రస్టీలు కోల అన్నారెడ్డి బొమ్మ పావన్ కుమార్ చిదుర సురేష్ తిమ్మాపూర్ ఎంఈఓ వి శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయురాలు వసీమ ఉపాధ్యాయులు ఏఏపిసి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆధునిక విద్యను ప్రోత్సహించేందుకు కంప్యూటర్లతో కూడిన డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఇన్వర్టర్, బ్యాటరీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు, పాఠశాల కార్యకలాపాల కోసం సౌండ్ సిస్టమ్‌ను అందించారు. అదనంగా ఆఫీస్ టేబుల్స్ బీరువాలు ప్రింటర్ వాటర్ ప్యూరిఫైయర్ వాటర్ ఫ్రిజ్ అలాగే స్పోర్ట్స్ డ్రెస్సులు కలిపి నాలుగు లక్షల విలువైన వస్తువులు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో రిబ్బన్ కట్టింగ్‌తో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య ప్రాముఖ్యతను వివరించి, లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. కార్యక్రమంలో ముక్క శరత్ కృష్ణ అధ్యక్షుడు, మయడం శివకాంత్ కార్యదర్శి, బట్టు వినోద్ తదితర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వారసంతలో వాహనదారుల నరకం

- రోడ్లపైనే విక్రయాలు..

నిమిషాల తరబడి ట్రాఫిక్ జామ్ !

**జమ్మికుంట, మార్చి 31 (ప్రజాతీర్పు)**



జమ్మికుంట పట్టణంలో నిర్వహించే వారసంత వాహనదారులకు చుక్కలు చూపిస్తోంది. సంత జరిగే రోజున ప్రధాన వీణవంక, కరీంనగర్ వెళ్లే దారులు దుకాణాలతో నిండిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. అధికారులు పట్టించుకోకపోవడంతో సామాన్య ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంత కోసం కేటాయించిన స్థలంలో కాకుండా, వ్యాపారులు తమ దుకాణాలను విచ్చలవిడిగా ప్రధాన రహదారులపైనే ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల రోడ్డు కుంచించుకుపోయి వాహనాల రాకపోకలకు వీల్లేకుండా పోతోంది. అత్యవసర పనుల మీద వెళ్లే వాహనదారులు కనీసం వంద మీటర్ల దూరం దాటడానికి 10 నుంచి 15 నిమిషాల సమయం పడుతోంది. అంబులెన్స్‌లు, ఇతర అత్యవసర వాహనాలు కూడా ఈ ట్రాఫిక్ ఉచ్చులో చిక్కుకుపోతున్నాయి. ఏళ్ల తరబడి ఈ సమస్య వేధిస్తున్నా, సంబంధిత అధికారులు మాత్రం కనీసం పర్యవేక్షణ చేయడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. కనీసం ట్రాఫిక్ క్రమబద్ధీకరించే సిబ్బంది కూడా ఉండకపోవడం గమనార్హం. "వారసంత రోజు ఈ దారిలో వెళ్లాలంటేనే భయం వేస్తోంది. రోడ్డు మొత్తం దుకాణాలే ఉంటున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి, రోడ్ల మీద దుకాణాలు పెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలి." తక్షణమే మున్సిపల్ , పోలీస్ అధికారులు స్పందించి, వారసంతను క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు. రహదారుల పై దుకాణాలు రాకుండా చూసి, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

# మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 31**



రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి, ఆర్ టి సి మంచిర్యాల డిపో మేనేజర్, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి అనిత లతో కలిసి ఎ పి ఎం లు, డి పి ఎం లు, స్వయం సహాయక సంఘాల మహిళలతో మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ద్వారా రాష్ట్రంలోని మహిళలకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికైనా ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నగదు పొదుపు జరుగుతుంని, తద్వారా ఆ నగదును కుటుంబ పోషణ నిమిత్తం వినియోగించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరిట పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 5 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రహరీ గోడ, వంటశాల, త్రాగునీరు, అదనపు గదులు ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేయబడిన ఏకరూప దుస్తులను సకాలంలో విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా 16 బస్సులు వస్తున్నాయని, ఆర్ టి సి సంస్థకు లీజ్ కి ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, రాష్ట్రంలో ప్రథమంగా నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ భవన్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు అని, శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. మహిళను కుటుంబ పెద్దగా నిర్ధారించి అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులను మహిళల పేరిట జారీచేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు అన్ని వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందే దిశగా బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం మహిళా సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ తాను గతంలో ఎక్కడికైనా వెళ్లాలి అంటే డబ్బుల గురించి ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా అందించిన ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లా కేంద్రానికి, బంధువుల ఇండ్లకు, పనుల నిమిత్తం వెళ్లేందుకు ఆధార్ కార్డు తీసుకొని వెళ్లడంతో ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని తెలిపారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యురాలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తనకు సంవత్సరానికి దాదాపు 40 వేల రూపాయలు మిగులుతున్నాయని, రోజువారి పనిమీద తమ గ్రామం నుండి మంచిర్యాలకు వెళ్లాలంటే 100 రూపాయలు ఖర్చు అయ్యేదని, నెలలో 20 సార్లకు పైగా ప్రయాణం చేయవలసి ఉంటుందని తెలిపారు. తద్వారా నెలకు 2 వేల రూపాయల చొప్పున ఆదా అవుతుందని, పని నిమిత్తంతో పాటు బంధువుల ఇండ్లకు, దేవాలయాలకు సంతోషంగా వెళుతున్నానని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా పొదుపు అయిన డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు సంఘంలో పొదుపు పెంపొందించుకుంటున్నానని తెలిపారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన లత ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా తాను ఇప్పటివరకు 20 వేల రూపాయల వరకు లబ్ధి పొందానని తెలిపారు. శుభకార్యాలకు, షాపింగ్ కు, దేవాలయాలకు, పిల్లల ఆసుపత్రులకు, బంధువుల కార్యక్రమాలకు వెళ్లేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. మహిళ సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతతో పాటు వివిధ వ్యాపార రంగాలలో అందిస్తున్న ప్రోత్సాహంతో వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని, తద్వారా మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నూతనంగా బదిలీపై వచ్చిన ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు రాజనర్సు

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మార్చి 31**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి నూతనంగా బదిలీ పై వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏసీపీ కిరణ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన పూల బొకే అందించిన,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు, ఈ సందర్భంగా వారు పలు విషయలపైన చర్చించడం జరిగినది, బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో మెయిన్ రోడ్డులో ప్రజలు ఎదుర్కుం టున్న ఇబ్బం దులను గమనించి రోడ్డు మధ్యలో ఉండే డివైడర్ లో, యు టర్న్ లు ఉన్నచోట ప్రజల అసౌకర్యాన్ని గమనించి పట్టణంలో రద్దీ ను దృష్టిలో పెట్టుకొని యూ టర్న్ అన్నింటిని మూసివేసి రోడ్డును క్రమబద్ధీకరించడం అభినందనీయమని అన్నారు అదేకాకుండ బెల్లంపల్లి డివిజన్ లో అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా ఉపేక్షింబోమని, ప్రజలందరూ కూడా పోలీస్ వారికి సహకరించి పోలీస్ వారి సేవలను ఉపయోగించుకోవాలని ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు

# సోనియా ఆరోగ్యం కోసం బిఆరెస్ నేత పూజలు

**(కోహెడ, మార్చ్ 31 (ప్రజాతీర్పు)**



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ (ఏఐసిసి )అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ టిఆర్ఎస్ నేత పూజలు చేయడం ఆశ్చర్యంగా ఉంది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పిడిశెట్టి రాజు సామాజిక కార్యకర్త. ఏ పార్టీ నాయకులైన, స్వాతంత్ర్య సమరయోధులైనా వారి జయంతి వర్ధంతులను తనకు తోచిన రీతిలో నిర్వహించడం ఆనవాయితీ. అలాగే మండలంలోని ఏ గ్రామంలో ఎవరు మరణించినట్లు తెలిసినా వెంటనే వెళ్లి పార్టీలకు అతీతంగా పరామ ర్శించడం పిడిశెట్టి ఉదార స్వభావానికి నిదర్శనం. ఈ క్రమంలో తాను బిఆర్ఎస్ పార్టీకి చెందినప్పటికీ, కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొదుతున్న విషయం తెలిసి మంగళవారం కోహెడ మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, నాలుగు కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేరవేర్చిన గొప్ప నాయకురాలు, తెలంగాణ దేవత గా అభివర్ణించారు. అనారోగ్యంతో గత ఐదు రోజులుగా సర్ గంగారాం (న్యూఢిల్లీ) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోనియా గాంధీ త్వరగా కోలుకోవాలని, ప్రజా క్షేత్రశీలో ఉండాలని భగవంతుడిని వేడుకున్నారు. కరడు కట్టిన కాంగ్రెస్ కార్యకర్తలం అంటూ జబ్బలు చరుచుకునే వారు, పార్టీ పేరుతో పదవులు అనుభవిస్తున్న నేతలు సైతం సోనియా ఆరోగ్యం పట్ల స్పందించక పోవడం, బిఆర్ఎస్ నేత ప్రత్యేక పూజలు చేయడం పట్ల పలువురు విస్మయశీ వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ కీర్తి శిఖరం, సాహితీ దిగ్గజ సర్వస్వం కపిలవాయి

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మార్చి 31**



నలుగురు ముఖ్యమంత్రులతో సన్మానం చేయించుకున్న ఏకైక సుప్రసిద్ధ కవి, పండితుడు, జ్యోతిష్కుడు, చరిత్రకారుడు, ఉపాధ్యాయుడైన కపిలవాయి లింగమూర్తి 98 వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో కపిలవాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడమైనది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ కీర్తి శిఖరం, సాహితీ దిగ్గజ సర్వస్వం ఐన కపిలవాయి లింగమూర్తి మహబూబ్ నగర్ జిల్లా జీనుకుంటలో 1928 మార్చి 31న మాణిక్యమ్మ, కపిలవాయి వెంకటాచలం దంపతులకు జన్మించాడని, తన మేనమామ చేవూరి లక్ష్మయ్య పాండిత్యాన్ని చూసి ప్రేరణ పొంది, చిన్నతనం నుంచే ఆయనతో సంభాషించడం ద్వారా శాస్త్ర - చారిత్రక పరిజ్ఞానం, జ్యోతిష నైపుణ్యం, సంస్కృతం - తెలుగు నిఘంటువులపై పట్టు, సాహిత్యం పై అపారమైన ప్రేమను లింగమూర్తి సంపాదించాడని, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ (తెలుగు సాహిత్యం) లో ఆయన పట్టభద్రుడయ్యారని, 1954లో నాగర్ కర్నూల్ లోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరి, ఆ తర్వాత ఏంఓఎల్ (మాస్టర్ ఆఫ్ ఓరియంటల్ లెర్నింగ్) లో శిక్షణ పొంది పాలెం లోని శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కళాశాలలో 1972లో హిస్టరీ లెక్చరర్ గా చేరారని, 1983 ఫిబ్రవరిలో పదవీ విరమణ చేశారని, సాహితీవేత్త డాక్టర్ లింగమూర్తి తెలుగు కవిత్వం, తెలుగు గద్యం రెండింటిలోనూ ప్రావీణ్యం సంపాదించారని, తెలుగు సాహిత్యంలో 100 పైగా పుస్తకాలు రాశారని, సాహిత్యంలోని అన్ని ప్రక్రియల్లో లింగమూర్తి నిష్ణాతుడిగా ప్రసిద్ధి చెందారని, ఉన్నత ప్రమాణాలను పాటించడంలో, వాస్తవిక ప్రదర్శనను ప్రోత్సహించడంలో ఆయనకు ఆయనే సాటి అని, సాహిత్యానికి ఎనలేని సేవ చేయడమే కాకుండా అనేక ప్రాచీన తాళపత్ర శాసన రచనలను వెలుగులోకి తీసుకురావడానికి కృషి చేశారని, ప్రాచీన తెలుగు సాహిత్యం, భాష నుంచి సంస్కృతీ నిర్దిష్ట పదాలు, మాండలికాలను సేకరించి వాటి అర్థాన్ని, వాటి వాడుకను వివరించారాయన అని, ఈ సంకలనం తెలంగాణ భాషకు కపిలవాయి ప్రసాదించిన నిజమైన వరం అని, తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తెలుగు విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్న తొలి వ్యక్తి కపిలవాయి అని, కపిలవాయికి రాష్ట్రస్థాయిలో అనేక సన్మానాలు జరిగాయని, 1983లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆయనను సన్మానించారని, తర్వాత కాలంలో ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి సత్కరించారని, తెలంగాణ రాష్ట్ర సమితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూడా ఆయనను సన్మానించారని, నలుగురు ముఖ్యమంత్రులతో సన్మానం చేయించుకున్న ఏకైక కవి పండితుడు కపిలవాయి అని, తెలంగాణ సాహితి దిగ్గజం కపిలవాయి లింగమూర్తి 2018 నవంబర్ 6న కన్నుమూశారని, సాహితీ లోకం మహోన్నత వ్యక్తిని కోల్పోయినా ఆయన అందించిన సాహిత్యం మాత్రం అజరామరం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ పంచముఖి శివాంజనేయ దైవ సన్నిధానం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మార్చి 31**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల శివారు లో బోర్ వెల్ దిగ్విజయంగా సఫలీకృతం చేయించిన స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కి హృదయ పూర్వక ధన్యవాదాలు 02/04/2026 రోజున హనుమజ్జయంతి ఉన్నందున, హనుమద్దీక్ష లో ఉన్న స్వాములకు ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆదేశాలతో మంగళవారం రోజున పంపు బిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంపు మెయిన్ స్విచ్ ఆన్ చేసి పంపు ఓపెన్ చేసిన కన్నాల సర్పంచ్ నాతరి మల్లమ్మ ఈ కార్యక్రమలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, టీపీసీసీ ఓబీసీ నాయకులు బండి ప్రభాకర్ యాదవ్. 2వ వార్డు కౌన్సిలర్ వంశీ కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు చిలువేరు సత్యనారాయణ, డికొండ రాజలింగు, సాంబమూర్తి, మూర్కురి చంద్రయ్య, శంకర్ చింతపండు శ్రీనివాస్, నాయకులు ఆసంపల్లి నర్సయ్య, మూర్తి, సమ్మిరెడ్డి గుమ్ముల శ్యామ్, జంగపల్లి కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సేవకు... అభినందన పురస్కారం

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 31**




పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ప్రస్తుతం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఎ ఎస్ ఐ సూర్యనారాయణ రాజు ను మంగళవారం జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ కిరణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపల్ ఉద్యోగుల పదవి విరమణ

- ముఖ్యఅతిథి గా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్).

**జమ్మికుంట మార్చి 31 (ప్రజాతీర్పు)**

జమ్మికుంట మున్సిపల్ లో విధులు నిర్వహించి మంగళవారం పదవి విరమణ పొందుతున్న గాజుల ఎల్లయ్య,బూడిద సారయ్య,దొడ్డే మొగిలి,గుల్లి మొగిలి పదవీ విరమణ ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా జమ్మికుంట మున్సిపల్ కి అనేక సేవలందించి మంగళవారంరోజు పదవి విరమణ పొందుతున్న మీరు ఎప్పుడైనా మీకు గాని మీ కుటుంబ సభ్యులకి గాని ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని నేను మున్సిపల్ కుటుంబానికి చెందిన వాడనని మా తాత నుండి నేటివరకు మది మున్సిపల్ కుటుంబం అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యండి ఆయాజ్ , వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ గారు, కౌన్సిలర్స్ శీలం శ్రీనివాస్, పొనగంటి రాము మాచెర్ల రాజు,కోలుగురి సురేష్, కూతడి తిరుపతి, పొనగంటి విష్ణు, బత్తుల లక్ష్మణ్,దిడ్డి రాము, మంద రాజేష్, మైస రవి పాల్గొన్నారు.



# గూడూరి శ్రీనివాస్ రెడ్డికి ఉగాది మహానంది పురస్కారం

**జమ్మికుంట మార్చి 31 (ప్రజాతీర్పు)**

జమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన గూడూరి శ్రీనివాస్ రెడ్డికి ఉగాది మహానంది జాతీయ పురస్కారం లభించింది. ప్రజాసేవ రంగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఈ అవార్డును ప్రదానం చేసింది. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్లో జరిగిన ఉగాది--మహానంది పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో గూడూరి శ్రీనివాస్ రెడ్డి కి ఈ అవార్డును అందజేశారు. బతుకమ్మ తల్లి గ్రంథకర్త, గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత డా. రంగాల శాంతి కృష్ణ ఆచార్య, సినీ హాస్యనటుడు ఆర్.ఎస్. నంద, సహజనటి రాధిక, బూట్ల రాజమల్లయ్య, కాసుల కిరణ్ కుమార్, సంస్థ జాతీయ అధ్యక్షుడు పోలోజ్ రాజ్ కుమార్ చేతుల మీదుగా గూడూరి శ్రీనివాస్ రెడ్డికి పురస్కారం అందించారు. పెద్దంపల్లి గ్రామపంచాయతీ కో-చైర్మన్ కమిటీ సభ్యుడు కాసుల కిరణ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు కందారపు రాజేష్ చారి, రాంపెల్లి జయప్రకాశ్, శ్రీరామోజు మహేంద్ర చారి, సర్పంచ్ ఏగీత పద్మ కుమార్, కార్యదర్శి ప్రదీప్ కుమార్, జమ్మికుంట మాజీ ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్, వార్డు సభ్యులు మారే పెల్లి రాజేష్, కొత్త గణపతి రెడ్డి, అఖిల, మోహన్ రెడ్డి, దొడ్డె రాజేంద్రప్రసాద్, పొద్దుటూరి మోహన్ రెడ్డి, వీరెల్లి శ్రీమాన్, పైండ్ల మోహన్ రెడ్డి, రాజు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం

**(కవ్వాల సురేందర్ ప్రజాతీర్పు, వేములవాడ) మార్చి 31**

వేములవాడ అర్బన్ మండలంలో నిర్వహించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అర్బన్, రూరల్ మండలంలోని కార్యకర్తలు హాజరై శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చెన్నమనేని వికాస్ పాల్గొని, కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, కార్యాచరణపై మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ , రూరల్ అధ్యక్షులు పరమేష్ గారు, కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేశ్ , కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి ,మంద రాజేందర్ , గౌతమ్, రాహుల్, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరూపిస్తే ఎలాంటి చర్చకైనా సిద్ధం

- ఫిషర్‌మెన్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ సవాల్.

**జమ్మికుంట మార్చి 31 (ప్రజాతీర్పు)**



జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో సర్పంచ్ ఏకపక్ష వ్యవహారాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినందుకు తనపై అసత్య ఆరోపణలు చేయడం దారుణమని కాంగ్రెస్ పార్టీ ఫిషర్‌మెన్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ మండిపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, శివాలయానికి సంబంధించిన ఆలయ కమిటీ ఏర్పాటు విషయంలో దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటి నుండి సర్పంచ్ కందికట్ల మధుసూదన్ కక్ష పెంచుకుని తనను తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నకిలీ లెటర్ ప్యాడ్ వాడుతున్నానని చేస్తున్న ఆరోపణలు అసత్యమని, నిజంగా అలాంటిదే ఉంటే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తనపై తప్పుడు ప్రచారం చేయడం వెనుక సర్పంచ్ అక్రమాలు బయటపడతాయనే భయం ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తనపై చేస్తున్న ఆరోపణలను ఖండించిన రాకేష్, "నేను డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే గ్రామస్తులు తీసుకునే ఎలాంటి చర్యకైనా సిద్ధం" అని స్పష్టం చేశారు. అధికారులు గ్రామానికి వచ్చిన సమయంలో తాను పారిపోయానని చెప్పడం అబద్ధమని, ఎంపీడీవో అనుమతితోనే మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసినట్లు తెలిపారు. అది కూడా లబ్ధిదారుల బకాయిల విషయానికేనని వివరించారు. సర్పంచ్ చరిత్ర, తన చరిత్ర గ్రామ ప్రజలకు తెలుసని, ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాలు అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. "నేను ఎలాంటి తప్పు చేయలేదని శివాలయంలో తడి బట్టలతో ప్రమాణం చేయడానికి సిద్ధం. నువ్వు అదే విధంగా ప్రమాణం చేయడానికి సిద్ధమా?" అంటూ సర్పంచ్‌కు పింగిలి రాకేష్ సవాల్ విసిరారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి సిఐడి పిలుపు

- ఏప్రిల్ 4న హాజరుకావాలని నోటీసులు

**జమ్మికుంట, మార్చి 31 (ప్రజాతీర్పు)**



హుజురాబాద్ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి రేవంత్ రెడ్డి సర్కార్ భారీ షాక్ ఇచ్చింది. ఈ సంవత్సరం జనవరి నెలలో జరిగిన సమ్మక్క సారక్క జాతర సమయంలో ఎమ్మెల్యే పై నమోదైన కేసును రాష్ట్ర ప్రభుత్వం సిఐడి కి అప్పగించింది. ఈ నేపథ్యంలో భవిష్యక్ రెడ్డికి సిఐడి అధికారులు నోటీసులు జారీ చేసి ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్లోని సిఐడి కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపించింది. గత జనవరి 29 న హుజురాబాద్ నియోజకవర్గం లో శ్రీ సమ్మక్క సారక్క జాతర వేల జరిగిన గొడవ లో ఎమ్మెల్యే కరీంనగర్ సిపి తోపాటు పోలీసులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసును అసెంబ్లీ సాక్షిగా సీఐడీకి అప్పగించనున్నట్లు సీఎం తెలిపారు. అందులో భాగంగానే సిఐడి అధికారులు ఏప్రిల్ 4వ తేదీన ఎమ్మెల్యే తో పాటు టిఆర్ఎస్ నేతలు గందె శ్రీనివాస్ ఎడవెల్లి కొండల్ రెడ్డి కట్టంగూరి మల్లారెడ్డి హర్షద్ కొలిపాక అజయ్ తో పాటు పలువురికి నోటీసులు జారీ చేసింది.

# ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి

- ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలి
- గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, మార్చి 31 (ప్రజా తీర్పు ):**



99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితా చదివి వినిపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపి డి ఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని మంగళ వారం ఒక ప్రకటన తెలిపారు.

# మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన.

- కలెక్టర్ గరిమ అగ్రవాల్.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) మార్చి 31**



ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకుపైగా పూర్తి అయి 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ. 10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై పలువురు మహిళలకు ఉచిత బస్ టికెట్ అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల సేవలు నిత్యం వినియోగిం చుకుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డీఎంలు ప్రకాశరావు, శ్రీనివాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మహాలక్ష్మి పథకం మహిళల సాధికారతకు బలమైన వేదిక

- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**( శరత్ రావు ప్రజాతీర్పు, కరీంనగర్ బ్యూరో) మార్చి 31**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. మహిళలకు మరింత శక్తినిచ్చిన ఈ పథకం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని పేర్కొన్నారు. ఆర్టీసీ ద్వారా మహాలక్ష్మి పథకం కింద 290 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదవడంతో పాటు సుమారు పదివేల కోట్ల రూపాయల ప్రయాణ చార్జీల ఆదా జరిగిన నేపథ్యంలో కరీంనగర్ బస్టాండ్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన అభినందన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత ఆర్టీసీ ప్రయాణం మహిళలకు ఒక వరంగా మారిందని, ఇది వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే కాకుండా ఉపాధి, విద్య, వైద్యం వంటి రంగాల్లో అవకాశాలను వినియోగించుకునేలా దోహదపడుతోందన్నారు. విద్యార్థినులు, ఉద్యోగినులు మరియు వివిధ అవసరాల కోసం మహిళలు ఈ పథకాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నారని తెలిపారు. గ్రామ గ్రామానా మహాలక్ష్మి పథకంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. జిల్లాలో ఈ పథకం సక్సెస్‌ఫుల్‌గా అమలవుతూ మహిళల సాధికారతకు బలమైన వేదికగా నిలుస్తోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కరీంనగర్ జిల్లాలో పథకం ప్రారంభం నుంచి ఇప్పటివరకు 6.91 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించగా, దాదాపు రూ. 308.84 కోట్ల లబ్ధి పొందినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ఈ పథకంపై మరింత అవగాహన పెంచాలని ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా ప్రయాణికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, ఆర్డీఓ కే. మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ స్వరూపా రాణి, ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్, కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి. రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు పి. మల్లేశం, ఎస్. భూపతిరెడ్డి, డిపో మేనేజర్ విజయ మాధురి, పర్సనల్ ఆఫీసర్ సంపత్, అకౌంట్స్ ఆఫీసర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి

- ద్విచక్ర వాహనాల వల్లే అధిక ప్రమాదాలు
- చేగుంటలో Arrive Alive కార్యక్రమం – ఉచిత కంటి పరీక్షలు
- జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

**మెదక్, మార్చి 31 (ప్రజా తీర్పు) :**

మెదక్: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మెదక్ జిల్లా చేగుంట పోలీస్ స్టేషన్‌లో "ూతీతీఅజవ ూశ్రీఅజవ" కార్యక్రమం లో భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు అధికంగా గురవుతున్నారని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. రైడర్‌తో పాటు పిలియన్ కూడా ×ూ× ప్రమాణిత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు కేవలం గణాంకాలు కాదని, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం బాధ, కన్నీరు దాగి ఉంటుందని అన్నారు. నిర్లక్ష్యం, అసావధానం కారణంగా ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం నేరమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. అలాగే అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని తెలిపారు. చివరగా, ప్రమాదాలు విధి కాదని---మన నిర్లక్ష్య ఫలితమేనని స్పష్టం చేస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి తమ కుటుంబాలను రక్షించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పీ నరేందర్ గౌడ్, సిఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**మెదక్, మర్చి 31(ప్రజా తీర్పు ):**



మంగళవారం హైదరాబాద్ నుండి చీఫ్ సెక్రటరీ రామ కృష్ణా రావు, వైద్య, పంచాయతి రాజ్, మున్సిపల్, మైనింగ్ కార్యదర్శులతో ఏప్రిల్ 2వ తేదీన ప్రజాపాలన .. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు తెలియచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు వివరించి గ్రామాభివృద్ధికి ఉపయోగించుకునే వివరాలను తెలియచేయాలన్నారు. ప్రజాపాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నామని, క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియచేయాలని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని. అలాగే ఇప్పటి వరకు చేసిన కార్యక్రమాలతో పాటు బడ్జెట్ కేటాయించిన ఇన్సూరెన్స్, పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్ విద్యార్థుల కు మధ్యాహ్న భోజనం గురించి గ్రామసభల్లో వివరించాలని తెలిపారు. గ్రామసభలకు విధి విధానాలు జారీ చేశామని ఆ ప్రకారం గ్రామ, వార్డు సభలకు ప్రజా ప్రతినిధుల ను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామ సభ ప్రారంభానికి. ముందు రాష్ట్ర గీతం అలపించాలని, తదుపరి సీఎం సందేశం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వినిపించాలని తెలి పారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, వ్యవసాయ బోర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, సన్న బియ్యం తదితర పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 తేదీన గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ, వార్డు సభలు నిర్భహణపై ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ మరియు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం, జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నియమితులైన ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను తప్పనిసరిగా నిర్వహించి, నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రజలందరూ గ్రామ సభలకు హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలను వెల్లడించి, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు. ఏప్రిల్ 1వ తేదీ బుధవారం జిపి కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు సమావేశం నిర్వహించాలని తెలిపారు. గ్రామ సభల్లో ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారుల జాభితా చదివి పినిపించాలని తెలిపారు. బడ్జెట్ లో ప్రతిపాదించిన నూతన పథకాలు, ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు గురించి ప్రజలకు తెలియ చేయాలన్నారు. ప్రారంభించడానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని వినిపించాలి తదుపరి, సీఎం సందేశం, లబ్ధిదారుల సందేశం తదుపరి గ్రామ, వార్డు సభలు సమస్యలు తెలుసుకోవాలని తెలి పారు. ప్రతి వార్డుకు ప్రత్యేక అధికారులను నియమించి వార్డు సభ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టర్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# జంగారాయిలో ఎస్పీ పరామర్శ 48 గంటల్లో దోపిడీ కేసు ఛేదన

- బాధితులకు భరోసా ఇచ్చిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్



**మెదక్, మర్చి 31 ( ప్రజా తీర్పు ):**

మెదక్ జంగారాయి గ్రామంలో వృద్ధ దంపతులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పరామర్శించారు. ఇటీవల జిల్లాలో సంచలనం సృష్టించిన దోపిడీ కేసును పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించారు. కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుడిని వేగంగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి బంగారాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. బాధితులు సావిత్రి, అంజయ్యలను ఎస్పీ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ ఘటనతో కలిగిన భయాందోళనలను తొలగిస్తూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా, కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన పోలీసుల పనితీరుపై జంగరాయి గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపించారు. జిల్లా ఎస్పీని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు అందించిన సమాచారంతోనే నిందితుడిని త్వరగా గుర్తించి పట్టుకోవడం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లూస్ అందించిన గ్రామస్థులను ఎస్పీ శాలువాలతో సన్మానించారు. ప్రజలు--పోలీసులు సమన్వయంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన తెలిపారు. ప్రజల సహకారం లేకుండా నేరాల నియంత్రణ సాధ్యం కాదని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని ఎస్పీ సూచించారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి గ్రామంలో భద్రతా చర్యలను బలోపేతం చేయాలని చెప్పారు. అనుమానితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సిఐ లు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎసై నారాయణ, సిబ్బంది, గ్రామ ప్రజలు ఉన్నారు.



## జమ్మికుంట రూరల్ సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ.

- ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ పి. వెంకటరమణ.
- రికార్డుల నిర్వహణపై సీఐ లక్ష్మీనారాయణకు ప్రశంసలు.

**జమ్మికుంట, మార్చి 31 (ప్రజాతీర్పు)**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) పి. వెంకటరమణ మంగళవారం జమ్మికుంట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయ పరిసరాలను, వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.

కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల స్థితిగతులు పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన అడిషనల్ డీసీపీ, విధి నిర్వహణలో నిబద్ధత కనబరుస్తున్న జమ్మికుంట రూరల్ సీఐ కె. లక్ష్మీనారాయణ ని ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకూడదని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వారితో పాటు హుజూరాబాద్ ఏసీపీ శ్రీమతి వి. మాధవి, హుజూరాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కాసువాగు భూములపై రైతులతో కేఎల్ఆర్. సమీక్షా

- రెవెన్యూ, పోలీస్ అధికారులతో వివరాలు తెలుసుకున్న కిచ్చెన్న
- కోర్టు కేసులపై ఆరా

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మార్చి31**

మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి. పరిధి బాలాపూర్ మండలం నాదర్ గుల్ గ్రామంలోని సర్వే నెంబర్ 613 భూముల సమస్యపై రైతులతో కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడారు. ఇవాళ తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిసి ఎస్సీ, బీసీ రైతులు... తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఇందిరమ్మ కాలంలో ఇచ్చిన భూములను ప్రైవేట్ బడా బాబులు కబ్జాలు చేస్తున్నారని... తమ అవసరాలను ఆసరా చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని నాదర్ గుల్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రెవెన్యూ, పోలీస్ అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాసువాగు రైతులు సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పదవ తరగతి వార్షిక పరీక్షల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ ని తొలగింపు

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మార్చి 31**





ప్రజాతీర్పు

"మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలోకి ఫోన్ తీసుకెళ్లిన విద్యార్థి"

మహేశ్వరం మండల కేంద్రం లోని పదవ తరగతి పరీక్ష కేంద్రం మోడల్ స్కూల్ నందు చీఫ్ సూపరింటెండెంటుగా విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ఇ.గోపి 28.3.2026 రోజున గణితం పరీక్ష రోజు ఒక విద్యార్థి పరీక్ష హాల్లోకి ఫోన్ తీసుకెళ్లిన విషయం విద్యార్థి యొక్క ఫోన్ రింగ్ కావటం వలన గుర్తించి అతని నుంచి ఫోన్ తీసుకొని పోలీసు స్టేషనులో అప్పగించడం జరిగింది. పరీక్ష హాల్లోకి వెళ్ళే ముందు ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాల్సి వుంటుంది. పరీక్షల విధుల్లో ఉన్న అధికారుల నిర్లక్ష్యం వలన ఈ సంఘటన జరిగిందని ధ్రువీకరించారు. అదే విధంగా ఇట్టి విషయాన్ని చీఫ్ సూపరింటెండెంట్ ఇ.గోపి,జిల్లా అధికారుల దృష్టికి తీసుకపోలేదని ప్రాథమిక విచారణలో తేలింది. ఇట్టి విషయం పత్రికల ద్వారా తెలుసుకున్న డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ పీవీ శ్రీహరి అతనిని పరీక్షల విధుల్లోంచి తొలగించి షోకాజ్ నోటీసులు జారీ చేయమని డిఈవో కి ఆదేశాలు జారీ చేశారు. ఇ.గోపి స్థానంలో సీనియర్ టీచర్ అంబిక చీఫ్ సూపరింటెండెంటుగా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలానుసారం నోటీసుకి వివరణ అందిన తర్వాత విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పరీక్షల విధుల్లో సైతం నిర్లక్ష్యం వహించినందుకు ఇరవై రోజుల క్రితం విధుల్లో నుంచి తప్పించారు.



## లింగగిరి అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ ఆకస్మిక తనిఖీ

**చెన్నారావుపేట మార్చి 31 (ప్రజా తీర్పు)**

మండల కేంద్రంలోనీ లింగగిరి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం స్థానిక సర్పంచ్ మేడబోయిన రజిత కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గర్భిణీలకు బాలింతలకు చిన్న పిల్లలకు అందుతున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషక ఆహార పదార్థాలు అర్హులకు సక్రమంగా అందేలా చూడాలని అన్నారు. గర్భిణీలకు చిన్నారులకు మెనూ ప్రకారం పాలు గుడ్లు ఇతర పోషక విలువలు గల ఆహారాన్ని నాణ్యతతో అందించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.



## సోషల్‌మీడియాపై కేంద్రం కత్తి!.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే ఇక అంతే!

- పోస్టు చేసే వారికి డైరెక్టుగా కేంద్ర ప్రభుత్వం నోటీసులు
- పోస్టును షేర్ చేసిన వారికి కూడా తలనొప్పులు తప్పవు

కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై మీ సోషల్‌మీడియా ఖాతాలో ఏదైనా వ్యతిరేక పోస్టు పెడుతున్నారా? లేదా మీ మిత్రుడు పంపించిన పోస్టును మరెవరికైనా షేర్ చేస్తున్నారా? అయితే, తస్మాత్ జాగ్రత్త. ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సోషల్‌మీడియా వేదికల మీద ఇకపై ఏదైనా పోస్ట్ చేస్తే, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మినిస్ట్రీ నుంచి మీకు నోటీసులు రావొచ్చు. ఆన్‌లైన్ వేదికలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే యూజర్లను, కంటెంట్ క్రియేటర్లను, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లను కూడా న్యూస్ పబ్లిషర్లుగానే ఇకపై కేంద్రం చూడబోతున్నది. అభ్యంతరకరమైన పోస్టులు పెడితే, డైరెక్టుగా యూజర్లకే నోటీసులు పంపించనున్నది. ఈ మేరకు ఐటీ నిబంధనలు, 2021లో కొన్ని సవరణలు ప్రతిపాదిస్తూ సోమవారం ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. దీనిపై ఏప్రిల్ 14 నాటికి అభిప్రాయాలు తెలియజేయాల్సిందిగా కోరింది.

### డ్రాఫ్ట్‌లో ఏమున్నదంటే?

సోషల్‌మీడియాలో యూజర్లు ఏదైనా పోస్టు పెట్టారనుకొందాం. అది అభ్యంతరకరంగా ఉన్నదని కేంద్రం భావిస్తే, సదరు పోస్టును తొలగించాలంటూ ఆ పోస్టు ప్రచురితమైన ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌కు (మాతృసంస్థకు) ఇప్పటివరకూ కేంద్రం నోటీసులు జారీ చేసేది. అయితే, తాజా సవరణలు అమల్లోకి వస్తే, ఇప్పుడు డైరెక్టుగా ఆ పోస్టును పెట్టిన లేదా షేర్ చేసిన యూజర్లకే ఆ నోటీసులు అందుతాయి. అంతేకాకుండా ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జారీ చేసే సలహాలు, సూచనలు పాటించనటువంటి సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లు తమకు ఇవ్వబడిన 'చట్టాల నుంచి రక్షణ' హోదాను కూడా కోల్పోయే ప్రమాదం ఉన్నది. ఈ మేరకు కేంద్రం తాజా సవరణలకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. న్యూస్, కరెంట్ అఫైర్స్ విషయంలో ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నది. దేశ సార్వభౌమాధికారం, భద్రత దృష్ట్యా నకిలీ వార్తలను అరికట్టడమే లక్ష్యంగా ఈ సవరణలు సిద్ధం చేసినట్టు అధికారులు పేర్కొన్నారు.



## కుర్తివాడ లోలి ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాలు

**పాపన్నపేట/మెదక్, మార్చి 31 ( ప్రజా తీర్పు)**



పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామంలో ముత్యా ల పోచమ్మ తల్లి బోనాలు మంగళవారం ఘనంగా జరిగాయి. అమ్మవారికి బోనాలు సమర్పించడం ముత్యాలపోచమ్మ భక్తుల ఆనవాయితీ. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో మంగళవారం మొక్కు లు చెల్లించుకోవడం, పోతరాజులు డప్పు సప్పులతో అమ్మవారికి బోనాలను సమర్పించారు. కులమతా లకు అతీతంగా కుర్తివాడ లో నివసించే ప్రతి ఒక్కరూ అమ్మ వారికి బోనాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని అందరి ఆరోగ్యం చల్లగా కాపాడాలని రైతులకు మంచి పంటలు బాగా పండాలని ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కుర్తివాడ గ్రామం ముత్యా ల పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమం లో ముత్యాల పోచమ్మ కమిటీ అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## అక్రమ సంబంధం కోసం అమానుషం..

### భార్య ఇద్దరు బిడ్డల హత్య! ఆత్మహత్య అనేది మిస్టరీ!


**చెన్నారావుపేట మార్చి 31 (ప్రజా తీర్పు)**

అక్రమ సంబంధం మోజులో ఓ వ్యక్తి కట్టుకున్న భార్యను కన్నబిడ్డలను అత్యంత దారుణంగా పొట్టనబెట్టుకున్నాడనీ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాడని అన్నారు. హైదరాబాద్‌లోని మూసాపేట పరిసరాల్లో జరిగిన ఈ హృదయ విదారక ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాకు చెందిన బోడ ప్రవీణ్ పదహారు చింతల తండాకు చెందిన స్రవంతిని 14 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు వీరికి ఇద్దరు కుమారులు కొన్నేళ్లుగా సాఫీగా సాగిన వీరి సంసారంలో రెండేళ్ల క్రితం మరో మహిళ ప్రవేశించింది. ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకున్న ప్రవీణ్ భార్యను వేధించడం మొదలుపెట్టాడనీ ఈ క్రమంలో సదరు మహిళను రెండో వివాహం కూడా చేసుకున్నానీ అన్నారు దీంతో దంపతుల మధ్య గొడవలు ముదిరాయి. పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు జరిగినా ప్రవీణ్ పద్ధతి మార్చుకోలేదు. రెండు రోజుల క్రితం నర్సంపేటలో జరిగిన పంచాయతీలో.. ఇకపై గొడవలు పడనని బాధ్యత నాదేనని బాండ్ పేపర్ రాసి ఇచ్చి భార్య పిల్లలను తీసుకెళ్లాడు. అయితే ఇది పక్కా పథకం ప్రకారమే జరిగినట్లు అనుమానం ఉందని స్రవంతి బంధువులు అన్నారు. సోమవారం హైదరాబాద్ చేరుకున్న ప్రవీణ్ మంగళవారం రాత్రి భార్యను చిత్రహింసలకు గురిచేసి ఉండొచ్చని అనంతరం బిర్యానీలో విషం కలిపి భార్య ఇద్దరు కుమారులకు తినిపించి చంపేశాడని ఎవరికి అనుమానం రాకుండా వారిని ఉరివేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడు అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలిసిన స్రవంతి బంధువులు ఆగ్రహంతో ఊగిపోతూ మాణిక్యం తండాలోని ప్రవీణ్ ఇంటికి నిప్పు పెట్టారు. అక్కడ ఉద్రికత పరిస్థితి నెలకొనడంతో పోలీసులు సకాలంలో చేరుకొని పరిస్థితిని అదుపులోకి పోలీసుల విచారణలో ఇది హత్య ఆత్మహత్య అనేది తెలియాల్సి ఉంది ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నెక్కొండ సిఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు. ఈ దర్యాప్తులో నెక్కొండ ఎస్సై మహేందర్, నర్సంపేట ఎస్సై గూడ అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. తల్లి సహ పిల్లలు మృతి చెందడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## బీజేపీ ఉచితాల వర్షం!.. ఉచితాలకు వ్యతిరేకమంటూనే భారీగా ఉచిత హామీలు

ఉచిత హామీలకు తాము వ్యతిరేకమని చెప్పుకునే బీజేపీ.. ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో భారీగా ఉచిత హామీలు ప్రకటిస్తున్నది. కేరళ, అస్సాం ఎన్నికలకు సంబంధించి తాజాగా విడుదల చేసిన పార్టీ మ్యానిఫెస్టోలో భారీగా రేవ్‌డీలను ప్రకటించింది. అధికారమే ధ్యేయంగా ఇతర పార్టీలతో పోటీపడి మరీ ఉచిత పథకాలను ప్రవేశపెడుతున్నది. పేద కుటుంబాలకు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు అందిస్తామని కేరళ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చింది. మహిళలకు భక్ష్య ఆరోగ్య సురక్ష కార్డ్ ద్వారా నెలకు 2,500 విలువైన ఇంటి సరుకులు అందజేస్తామని తెలిపింది. అలాగే మహిళలు, వితంతువులకు, 70 ఏండ్లు పైబడిన వయో వృద్ధులకు నెలకు రూ. 3,000 పెన్షన్ అందజేస్తామని ప్రకటించింది.

# ఆలయంలో తొక్కిసలాట.. 9 మంది దుర్మరణం





నలంద: బీహార్‌లోని నలంద జిల్లాలో గల శీతల మాత ఆలయంలో మంగళవారం ఉదయం జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది భక్తులు దుర్మరణం చెందారు. చైత్ర మాసం చివరి మంగళవారాన వచ్చిన శీతలాష్టమి సందర్భంగా దేవతకు నైవేద్యాలు సమర్పించే ఆచారాన్ని పాటించడానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. క్యూలోని కొందరు భక్తులు లైన్ దాటి దర్శనానికి పరుగులు పెట్టడం తొక్కిసలాటకు దారి తీసింది. సుమారు 10 వేల మంది భక్తులు గుమికూడిన చోట ఈ దుర్ఘటన జరిగింది. ఆలయం వద్ద ఒక పోలీస్‌ను కూడా భద్రత కోసం నియమించలేదని భక్తులు ఆరోపించారు. మరోవైపు నలందలో రాష్ట్రపతి పర్యటనకు 2,500 మంది పోలీసులతో భద్రత కల్పించడం గమనార్హం.



# ఎలక్ట్రానిక్‌పై స్మార్ట్‌గా బాదుడు

- ఫోన్లు, టీవీలు, ఏసీ ధరలు పెంచేయోచనలో సంస్థలు
- వచ్చే నెలలో ధరలు 10 శాతం వరకు పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 31: పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు దేశీయ ఎలక్ట్రానిక్స్ పరికరాలపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతున్నది. జీఎస్టీ రేటు తగ్గడంతో భారీ ఉపశమనం పొందిన కస్టమర్లకు యుద్ధం గట్టి షాకిచ్చింది. ఎంట్రీ లెవల్ ఎలక్ట్రానిక్ పరికరాలతోపాటు అన్ని రకాల ఉత్పత్తుల ధరలు భారీగా పెరుగబోతున్నాయి. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ఏసీ, వాషింగ్ మెషిన్ల ధరలు 10 శాతానికి పైగా పెంచడానికి కంపెనీలు రెడీ అవుతున్నాయి. ఉత్పత్తి వ్యయం అధికం కావడంతోపాటు రూపాయి విలువ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోవడం కారణంగా తమపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా ధరలను సవరించాల్సి వస్తున్నదని సంస్థలు ప్రకటిస్తున్నాయి. అంతర్జాతీయ బ్రాండ్లు అయిన వివో, ఒప్పో, సామ్‌సంగ్, షియోమీలు తమ మాడళ్ల ధరలను 10 శాతం వరకు పెంచుతున్నట్టు ఇప్పటికే సంకేతాలిచ్చాయి.

### ఎనిమిదేండ్ల నాటికి ధరలు..

మళ్లీ ఎంట్రీ లెవల్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ధరలు ఆరు నుంచి ఎనిమిదేండ్ల కిందటి స్థాయికి చేరుకోబోతున్నాయి. దశాబ్దకాలం క్రితం స్మార్ట్‌ఫోన్, టీవీలు, ఏసీల ధరలు గరిష్ఠ స్థాయిలో ఉండేవి. ఆ తర్వాత కాలంలో టెక్నాలజీ రంగంలో వచ్చిన పెనుమార్పులకు తోడు దేశీయ తయారీ వ్యవస్థను ప్రోత్సహించడానికి కేంద్రం తీసుకొచ్చిన పీఎల్ఐ స్కీమ్‌తో వీటి ధరలు భారీగా పడిపోయాయి. మళ్లీ ఇప్పుడు అదే స్థాయికి చేరుకోనున్నాయి. వచ్చే నెలలో ధరల గరిష్ఠ స్థాయిలో పెరుగనున్నాయని గోద్రెజ్ బిజినెస్ హెడ్ కమల్ నంది తెలిపారు.



# అరబ్‌ను వీడుతున్న కుబేరులు!

యుద్ధం సెగ కుబేరులను వదలడం లేదు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అత్యంత సంపన్నవర్గాలు హాంకాంగ్‌ను వదలడానికి సిద్ధమవుతున్నట్టు ఆసియా బ్లూంబర్గ్ తాజాగా వెల్లడించింది. గతంలో దుబాయి, హాంకాంగ్, సింగపూర్‌లో అత్యధికంగా పెట్టుబడులు పెట్టిన సూపర్ రిచ్ వర్గాలు..ప్రస్తుతం వీరు పునరాలోచనలో పడ్డారు. వీరు తమ ఆఫీస్‌లను యూరప్‌కు షిఫ్ట్ చేసేయోచనలో ఉన్నట్టు తెలుస్తున్నది. గడిచిన ఏడాదికాలంలో హాంకాంగ్‌ను వదిలిన శ్రీమంతులు 25 శాతం ఎగబాకి 3,384 మందికి చేరుకున్నారని బ్లూంబర్గ్ వెల్లడించింది. ఉదాహరణకు లండన్‌కు చెందిన ఫ్యామిలీ ఆఫీస్ హెడ్ అన్మోల్ గోయెల్ మాట్లాడుతూ...ఈ ఏడాది యూఏఈలో తమ నూతన కార్యాలయాన్ని తెరువాలనుకున్నప్పటికీ, ప్రస్తుతం గల్ఫ్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయాన్ని వాయిదావేస్తున్నట్టు చెప్పారు. ఈ వారంలో హాంకాంగ్‌లో జరిగిన వరుస ఘటనలు, ఆసియా ఆర్థిక కేంద్రమైన హాంకాంగ్ తిరిగి పుంజుకోనున్నట్టు అంచనాలు వెల్లడయ్యాయి. సద్దుమణిగే సూచనలు పెద్దగా కనిపించని యుద్ధం నేపథ్యంలో పెట్టుబడిదారులు దుబాయి, అబుదాబిలకు ప్రత్యామ్నాయాల కోసం వేచి చూస్తున్నట్టు పేర్కొంది.





# అమ్మో ఏప్రిల్ ఒకటో తారీఖు..! సామాన్యులపై ఆర్థిక భారం ఇక మొదలు..

కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుండి ఉద్యోగులు, పన్ను చెల్లింపుదారులు, బ్యాంకింగ్ కస్టమర్‌లపై ప్రభావం చూపే కీలక మార్పులు అమలులోకి వస్తాయి. లేబర్ చట్టాలు, ౹ఫ్రాఖీ కటింగ్స్, ఎ=ూా, పాన్ నిబంధనలు, ఫాస్టాగ్ ధరలు, ఎణఖీజ ూావీ ఛార్జీలు మారనున్నాయి. కొత్త ఆర్థిక సంవత్సరం.. ఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా పలు కీలక మార్పులు అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులు ముఖ్యంగా ఉద్యోగులు, పన్ను చెల్లింపుదారులు, బ్యాంకింగ్ వినియోగదారులపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్నాయి. కొత్త లేబర్ చట్టాల అమలుతో ఉద్యోగుల జీతాల నిర్మాణంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. బేసిక్ శాలరీని మొత్తం జీతంలో 50 శాతం వరకు నిర్ధారించడంతో, ప్రావిడెంట్ ఫండ్ (౹ఫ్రాఖీ) కటింగ్స్ పెరిగే అవకాశం ఉంది. దీంతో టేక్-హోమ్ శాలరీ కొంత తగ్గవచ్చని అంచనా. ఇక పన్ను వ్యవస్థలో కూడా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కొత్త ఇన్‌కమ్ టాక్స్ చట్టం 2025 అమల్లోకి రానుండగా, పాత పన్ను విధానాన్ని కొనసాగించే వారికి కొన్ని సడలింపులు లభించనున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు నగరాలను 50 శాతం హెచ్‌ఆర్‌ఏ మినహాయింపు జాబితాలో చేర్చడం ఉద్యోగులకు ఊరటనిచ్చే అంశంగా భావిస్తున్నారు. కార్పొరేట్ ఉద్యోగులకు అందించే సదుపాయాల విషయంలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి. మీల్ వోచర్లపై టాక్స్ ఫ్రీ పరిమితిని రూ.50 నుంచి రూ.200కు పెంచారు. అలాగే కంపెనీలు ఇచ్చే వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.2 లక్షలకు పెంచడం ద్వారా ఉద్యోగులకు కొంత ఉపశమనం కలిగే అవకాశం ఉంది. ఇక పాన్ కార్డ్ వినియోగానికి సంబంధించిన నిబంధనలు మరింత కఠినతరం అయ్యాయి. భీమా ప్రీమియం మొత్తం ఎంతైనా సరే పాన్ వివరాలు తప్పనిసరి చేశారు. ఆస్తి కొనుగోళ్లలో రూ.20 లక్షలు దాటితే, అలాగే హోటల్ లేదా ఇతర భారీ ఖర్చుల్లో రూ.1 లక్ష దాటినా పాన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. రవాణా రంగంలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఫాస్టాగ్ వార్షిక పాస్ ధరను రూ.3,000 నుంచి రూ.3,075కు పెంచింది. ఇక బ్యాంకింగ్ రంగంలో, ఎణఖీజ బ్యాంక్ ఏటీఎంలలో యూపీఐ ద్వారా ఐదుసార్లు మించి నగదు ఉపసంహరణ చేస్తే రూ.23 చార్జీ విధించనుంది.

# క్రూడాయిల్, ఉద్రిక్త పరిస్థితులు తగ్గితేనే..

## 2026-27లో దేశీయ స్టాక్ మార్కెట్లు కోలుకునే అవకాశం



నూతన ఆర్థిక సంవత్సరంలో దేశీయ ఈక్విటీ మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు గురయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, ముడి చమురు ధరలు స్థిరపడిన తర్వాతే ఈక్విటీలు కోలుకునే అవకాశాలున్నాయని, లేకపోతే తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనుకావచ్చునని అంచనాలు వెల్లడయ్యాయి. యుద్ధం దెబ్బకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో సెన్సెక్స్ 7 శాతం లేదా 5,467.37 పాయింట్లు కోల్పోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 1,187.95 పాయింట్లు లేదా 5 శాతం పతనం చెందింది. ప్రపంచ స్థూల ఆర్థిక అనిశ్చితి పరిస్థితులు నెలకొనడం, నిరంతర భౌగోళిక రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు పెరుగుతుండటం, క్రూడాయిల్ ధరలు ఎగబాకుతుండటం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడం కూడా ఈక్విటీల ర్యాలీకి బ్రేక్‌లు వేసే అవకాశాలుంటాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సెన్సెక్స్ 9,339.64 పాయింట్లు లేదా 11.48 శాతం కోల్పోయింది. ప్రస్తుతం బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 115 డాలర్ల స్థాయిలో కదలాడుతున్నది. వచ్చే ఏడాది తొలి ఆరు నెలల్లో సూచీలకు పతనం తప్పదని హెచ్చరించిన విశ్లేషకులు..రెండో అర్ధభాగంలో మాత్రం కాస్త కోలుకునే అవకాశాలు మెండుగావున్నాయన్నారు.

### 51 లక్షల కోట్లు ఆవిరి

దలాల్‌స్ట్రీట్‌లో మదుపరులు రూ.51 లక్షల కోట్ల సంపదను నష్టపోయారు. యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు బీఎస్ఈ సెన్సెక్స్ 11 శాతం లేదా 9,339.64 పాయింట్లు నష్టపోవడంతో వీరు రూ.51 లక్షల కోట్ల సంపదను కోల్పోవాల్సి వచ్చింది. దీంతో బీఎస్ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.51,09,498.82 కోట్లు కరిగిపోయి రూ.4,12,41,172.45 కోట్ల(4.36 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది.




# డాటాను తెగవాడేస్తున్నారు!

## 2025లో నెలకు దేశీయ సరాసరి డాటా వినిమయం 31 జీబీలు

దేశవ్యాప్తంగా డాటా వినిమయం వాయువేగంతో దూసుకుపోతున్నది. సరాసరిగా నెలకు సగటు భారతీయుడు 31 జీబీల డాటాను వినియోగిస్తున్నారు. 2024లో 27.5 జీబీల డాటాను వినియోగిస్తుండగా..ఆ తర్వాత ఏడాది 2025లో ఇది 10 శాతం ఎగబాకి 31జీబీలకు చేరుకున్నదని టెలికాం పరికరాల తయారీ దిగ్గజం నోకియా తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. 13వ ఎడిషన్‌గా నోకియా వార్షిక మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ ఇండెక్స్‌ను మంగళవారం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా నెలవారీ 5జీ డాటా ట్రాఫిక్ 70 శాతం ఎగబాకి 12.9 ఎక్సాబైట్స్‌కి చేరుకున్నట్టు తెలిపింది. మొత్తం మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ యూజర్లలో 47 శాతం 5జీ యూజర్లే ఉన్నారు. 2025లో సరాసరి నెలవారీ మొబైల్ డాటా వినిమయం 31జీబీలకు చేరుకున్నదని, గడిచిన ఐదేండ్లలో సరాసరిగా 18 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు వేగవంతంగా విస్తరిస్తుండటం, ఏఐ అప్లికేషన్లు, 4కే వీడియో స్ట్రీమింగ్, క్లౌడ్ గేమింగ్‌లకు ఉన్న డిమాండ్ వల్లనే డాటా వినిమయం ఊపందుకున్నదని పేర్కొంది. 5జీ సబ్‌స్క్రైబర్లలో ప్రపంచంలో రెండో స్థానంలో భారత్ నిలువగా, అలాగే 5జీ డాటా వినిమయంలోనూ, 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ కలిగివున్నవారిలో కూడా సెకండ్ ప్లేస్‌లో ఉన్నది. మెట్రో నగరాల్లో 5జీ అందుబాటులోకి రావడంతో ఇక్కడ వినియోగిదారులు భారీగా పెరిగారు. మొత్తం మొబైల్ వినిమయంలో ఈ వాటా 58 శాతానికి పైగా ఉన్నది. 2025 చివరినాటికి దేశవ్యాప్తంగా 89 కోట్ల 4జీ డివైజ్‌లు ఉండగా, 38.3 కోట్ల 5జీ డివైజ్‌లు ఉన్నాయి.

# బ్యాంక్ అకౌంట్‌కు ఆటో పే ఎనేబుల్ చేశారా? అయితే ఇది తప్పక తెలుసుకోండి!



నేటి వేగవంతమైన జీవనశైలిలో ఈఎంఐలు, విద్యుత్ బిల్లులు, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్‌లు, బీమా ప్రీమియంల వంటి నెలవారీ చెల్లింపులను సకాలంలో పూర్తి చేయడానికి చాలా మంది స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ లేదా ఆటోమేటిక్ పేమెంట్‌లను ఆశ్రయిస్తున్నారు. బ్యాంక్ ఖాతా నుంచి నిర్దిష్ట తేదీకి డబ్బు స్వయంచాలకంగా కట్ కావడం వల్ల చెల్లింపులు మిస్ అవ్వకుండా ఉండటం ఈ విధానం ప్రధాన ప్రయోజనం. అయితే ఈ సౌకర్యాన్ని ఉపయోగిస్తున్న వారు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్‌ను ఏర్పాటు చేసే సమయంలో, మొత్తం వివరాలను జాగ్రత్తగా చదవడం అవసరం. ఎన్ని రూపాయలు కట్ అవుతాయి, ఎంత తరచుగా కట్ అవుతాయి, చెల్లింపు విధానం ఏమిటి వంటి అంశాలను స్పష్టంగా తెలుసుకోవాలి. ముఖ్యంగా క్రెడిట్ కార్డు బిల్లులు లేదా యుటిలిటీ బిల్లుల వంటి సందర్భాల్లో మొత్తం మారుతూ ఉండే అవకాశం ఉండటం వల్ల, ఖర్చులపై ముందస్తు అంచనా ఉండాలి. అదే సమయంలో ఈ సేవలను ఉపయోగించడానికి విశ్వసనీయమైన వేదికలను మాత్రమే ఎంచుకోవడం అత్యంత కీలకం.




# విమాన చార్జీలకు రెక్కలు!

## పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులే కారణం

పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు ధరలు భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో విమానయాన సంస్థల లాభాలకు గండిపడనుండగా, విమాన చార్జీలు భారీగా పెరిగాయని అంతర్జాతీయ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్(ఐఏటీఏ) వెల్లడించింది. ప్రస్తుతం ఐఏటీఏలో ఎయిర్ ఇండియాతోపాటు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, స్పైస్‌జెట్ కలుపుకొని 350 సంస్థలు సభ్యత్వంపొందివున్నాయి. మంగళవారం ఐఏటీఏ..ఫిబ్రవరి నెలకుగాను అంతర్జాతీయ ప్యాసింజర్ డిమాండ్ నివేదికను విడుదల చేసింది. ప్రతి కిలోమీటర్‌కూ ప్రయాణికుడిపై వచ్చే ఆదాయం 6.1 శాతానికి పెరిగింది. అంతక్రితం ఏడాది ఇది 5.6 శాతంగా ఉన్నది. ప్యాసింజ్ లోడ్ ఫ్యాక్టర్ 81.4 శాతంగా ఉన్నట్టు పేర్కొంది. ఈ సందర్భంగా ఏఐటీఏ డైరెక్టర్ జనరల్ విల్లీ వాల్ష్ మాట్లాడుతూ.. ప్రతి కిలోమీటర్‌కూ ప్రయాణికుడిపై వచ్చే ఆదాయం 6.1 శాతానికి పెరిగిందని, ఫండమెంటల్స్ బలంగా ఉండటం డిమాండ్ పెరుగడానికి మరో కారణమన్నారు. యుద్ధం రోజుల తరబడి కొనసాగితే గ్లోబల్ మార్కెట్లో క్రూడాయిల్ కొండెక్కే అవకాశాలున్నాయని, దీంతో టికెట్ చార్జీలను మరోసారి పెంచేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. మార్చిలో విమాన ప్రయాణికులు వృద్ధి 5 శాతంగా ఉంటుందని గతంలో అంచనావేసినప్పటికీ చివరకు 3.3 శాతానికి సరిపోయింది. ఫిబ్రవరి 2026లో కెపాసిటీ 1.9 శాతం అధికమవగా, లోడ్ ఫ్యాక్టర్ మాత్రం 89.1 శాతానికి పరిమితమైంది.

# వార్ ఎఫెక్ట్.. భారీగా పెరిగిన పెట్రోల్ ధర! లీటర్ ఎంతంటే..?

పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు పెరిగి, యుద్ధ పరిస్థితులు నెలకొన్న తర్వాత ప్రపంచ ఇంధన మార్కెట్లపై గణనీయమైన ప్రభావం పడింది. ముఖ్యంగా అమెరికాలో పెట్రోల్ ధరలు భారీగా పెరిగాయి. తాజా నివేదికల ప్రకారం అక్కడ గ్యాసోలిన్ సగటు ధర గ్యాలన్‌కు 4.02 డాలర్లకు చేరి, 2022 తర్వాత తొలిసారిగా 4 డాలర్ల మార్క్‌ను దాటింది. అమెరికా ఆటోమొబైల్ సంస్థ ూాూా వెల్లడించిన గణాంకాల ప్రకారం యుద్ధం ప్రారంభానికి ముందు గ్యాలన్‌కు సుమారు 3.76 డాలర్లుగా ఉన్న ధరలు, ఇప్పుడు గణనీయంగా పెరిగాయి. డీజిల్ ధరలు మరింతగా ఎగసి గ్యాలన్‌కు 5.45 డాలర్ల స్థాయికి చేరాయి. ఒక గ్యాలన్‌లో సుమారు 3.78 లీటర్లు ఉండటంతో, అమెరికాలో లీటరు పెట్రోల్ ధర దాదాపు రూ.100కు చేరువలో ఉంది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి గ్యాలన్‌కు 1 డాలర్‌కు పైగా పెరుగుదల నమోదవడం, లీటరు ధరలో సుమారు రూ.25 పెరుగుదలగా అంచనా వేస్తున్నారు. ఈ పెరుగుదలకు ప్రధాన కారణం ముడి చమురు ధరల పెరుగుదల. యుద్ధ ప్రభావంతో సరఫరా గొలుసు దెబ్బతినడం, పశ్చిమ ఆసియా దేశాల్లో ఉత్పత్తి తగ్గడం వంటి అంశాలు గ్లోబల్ మార్కెట్లపై ఒత్తిడిని పెంచాయి. పెట్రోల్ తయారీలో ముడి చమురు కీలక ముడిపదార్థం కావడంతో, దాని ధరల పెరుగుదల నేరుగా వినియోగదారులపై పడింది.

# భయపెడుతున్న ద్రవ్యోల్బణం..! డబ్బుల విషయంలో ఈ మార్పులు చేసుకోండి! ద్రవ్యోల్బణం, పరిమిత

ఆదాయంతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారా? ఈ ఆర్టికల్ సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో ఆర్థిక స్థిరత్వాన్ని సాధించే మార్గాలను వివరిస్తుంది. ఖర్చులను ట్రాక్ చేయడం, అనవసరమైన వాటిని తగ్గించడం, అదనపు ఆదాయం సంపాదించడం, అత్యవసర నిధి ఏర్పాటు చేసుకోవడం, బీమా తీసుకోవడం ద్వారా ఆర్థిక భద్రత పొందవచ్చు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పరిమిత ఆదాయం నేపథ్యంలో నేటి పరిస్థితుల్లో చాలా మంది ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. రోజువారీ ఖర్చులు పెరగడం, ఆకస్మిక వైద్య వ్యయాలు రావడం వంటి అంశాలు కుటుంబ బడ్జెట్‌ను అస్థిరంగా మార్చుతున్నాయి. అయితే, సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో ఈ పరిస్థితిని నియంత్రించవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ముందుగా ఆదాయం, ఖర్చులపై స్పష్టమైన అవగాహన అవసరం. ప్రతి రూపాయి ఎక్కడ ఖర్చవుతోందో తెలుసుకోవడానికి ఖర్చులను నమోదు చేయడం కీలకం. డైరీ లేదా డిజిటల్ నోట్‌లో అన్ని లావాదేవీలను నమోదు చేస్తే, అవసరమైన, అనవసర ఖర్చుల మధ్య తేడా స్పష్టంగా తెలుస్తుంది. అద్దె, ఆహారం, విద్యుత్ బిల్లులు వంటి ముఖ్య ఖర్చులకు ప్రాధాన్యత ఇవ్వాలి. అదే సమయంలో, బయట భోజనం, షాపింగ్, అవసరం లేని సబ్‌స్క్రిప్షన్‌లను తాత్కాలికంగా తగ్గించడం ద్వారా ఖర్చులను నియంత్రించవచ్చు. కేవలం ఖర్చులు తగ్గించడం మాత్రమే సరిపోదు. అదనపు ఆదాయం సంపాదించడం కూడా అవసరం. వ్యక్తిగత నైపుణ్యాలను



ఉపయోగించి పార్ట్‌టైమ్ పనులు, ఫ్రీలాన్సింగ్, ట్యూటరింగ్ లేదా ఆన్‌లైన్ ప్రాజెక్టుల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చు. ఇది ఆర్థిక స్థిరత్వానికి సహాయపడుతుంది.

అత్యవసర నిధి ఏర్పాటు చేయడం కూడా ముఖ్యమైన అంశం. కనీసం ఆరు నెలల ఖర్చులకు సరిపడే నిధిని క్రమంగా కూడబెట్టడం ద్వారా ఆకస్మిక పరిస్థితుల్లో ఆర్థిక భద్రత పొందవచ్చు. అదనంగా, ఆరోగ్య, జీవిత బీమా పాలసీలు తీసుకోవడం ద్వారా అనుకోని ప్రమాదాల ప్రభావాన్ని తగ్గించవచ్చు. ఆర్థిక మెరుగుదల ఒకరోజులో సాధ్యం కాని ప్రక్రియ. ప్రతి వారం బడ్జెట్‌ను సమీక్షించడం, చిన్న లక్ష్యాలను నిర్ణయించడం ద్వారా క్రమంగా పురోగతి సాధించవచ్చు. మొత్తంగా, ఖర్చుల నియంత్రణ, ఆదాయం పెంపు, సరైన ప్రణాళిక ద్వారా ఆర్థిక ఒత్తిడిని తగ్గించుకోవడం సాధ్యమవుతుంది.

# కింగ్స్ ఆల్‌రౌండ్ షో

- గుజరాత్‌పై అలవోక విజయం
- కూపర్ సూపర్ ఎంట్రీ
- రాణించిన వైశాక్, చాహల్



ఐపీఎల్-19వ సీజన్‌ను నిరుటి రన్నరప్ పంజాబ్ కింగ్స్ ఘనంగా ప్రారంభించింది. తమ తొలి మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ షోతో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తుచేసి విజయంతో టైటిల్ వేటను మొదలెట్టింది. ముల్లాన్‌పూర్ వేదికగా టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రత్యర్థిని 3 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. గిల్ సేన నిర్దేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన కింగ్స్.. 19.1 ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి గెలుపు బోణీ కొట్టింది. ఈ లీగ్‌లో అరంగేట్ర మ్యాచ్ ఆడిన కూపర్ కనోలి (44 బంతుల్లో 72 నాటౌట్, 5 ఫోర్లు, 5 సిక్సులు) అర్ధశతకానికి తోడు ప్రభ్‌సిమ్రన్ సింగ్ (24 బంతుల్లో 37, 1 ఫోర్, 4 సిక్సులు) రాణించారు. పంజాబ్ ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన టైటాన్స్.. బ్యాటర్ల వైఫల్యంతో 20 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 162 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ గిల్ (27 బంతుల్లో 39, 6 ఫోర్లు), జోస్ బట్లర్ (33 బంతుల్లో 38, 3 ఫోర్లు, 2 సిక్స్) మినహా మిగిలినవారంతా తేలిపోయారు.

### కూపర్.. సూపర్

స్వల్ప ఛేదనలో రెండో ఓవర్లోనే ప్రమాదకర ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య (7) వికెట్‌ను కోల్పోయిన పంజాబ్ ఆ తర్వాత ధాటిగా ఆడింది. ప్రభ్‌సిమ్రన్, కనోలి గుజరాత్ బౌలర్లపై ఎదురుదాడికి దిగడంతో స్కోరుబోర్డు కరిగిపోయింది. రబాడా నాలుగో ఓవర్లో ప్రభ్‌సిమ్రన్ రెండు సూపర్ సిక్సులతో అలరించగా కనోలి కూడా ఓ సిక్స్ బాదడంతో 19 పరుగులొచ్చాయి. సుందర్ ఓవర్లో సిక్స్‌తో టచ్‌లోనే కనిపించిన ప్రభ్‌సిమ్రన్.. రషీద్ పదో ఓవర్లో లాంగాన్ మీదుగా భారీ షాట్ ఆడబోయి ప్రసిద్ధ్ చేతికి చిక్కడంతో 49 బంతుల్లోనే 76 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి రావడంతోనే అశోక్ ఓవర్లో రెండు పుల్‌షాట్ సిక్సులు కొట్టిన కెప్టెన్ శ్రేయాస్ (18).. ప్రసిద్ధ్ ఓవర్లో నిష్క్రమించాడు. ఐదో స్థానంలో వచ్చిన వధేర (3)ను వాషింగ్టన్ ఔట్ చేశాడు. ఇదే జోష్‌లో ప్రసిద్ధ్ తన మరుసటి ఓవర్లో శశాంక్ (4), స్టోయినిస్‌ను ఔట్ చేయడంతో మ్యాచ్ కాస్తా ఉత్కంఠకు దారితీసింది. యాన్సెన్ (9) కూడా నిరాశపరిచినా బార్ట్‌లెట్ (11ని) అండతో కూపర్ ఏకాగ్రత కోల్పోకుండా లాంఛనాన్ని పూర్తిచేశాడు.

### టైటాన్స్ కష్టంగా..

ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్‌కు.. బార్ట్‌లెట్ వేసిన రెండో ఓవర్లో గిల్ మూడు బౌండరీలతో 14 రన్స్ రాబట్టాడు. ఆ జట్టు ఇన్నింగ్స్‌లో ఒక ఓవర్లో సాధించిన అత్యధిక పరుగులివే. యాన్సెన్ తాను వేసిన తొలి ఓవర్లోనే సాయి సుదర్శన్ (13)ను ఔట్ చేయగా పవర్ ప్లే ముగిసేసరికి టైటాన్స్ వికెట్ నష్టపోయి 54 రన్స్ మాత్రమే చేయగల్గింది. గిల్, బట్లర్ క్రీజులో ఉన్నా స్కోరువేగం మాత్రం పుంజుకోలేదు. చాహల్ 9వ ఓవర్లో బౌండరీ సాధించిన గిల్.. మూడో బంతికి కనోలికి క్యాచ్ ఇచ్చి వెనుదిరగడంతో 46 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఇక ఆ తర్వాత టైటాన్స్ ఇన్నింగ్స్ టెస్టులను తలపించింది. పంజా బ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో 11-19 ఓవర్ల మధ్య టైటాన్స్ రాబట్టిన పరుగులు 66 మాత్రమే. 12వ ఓవర్లో 13 పరుగులు రాగా మిగిలిన ఓవర్లలో డబుల్ డిజిట్ స్కోరు కూడా చేయలేక గుజరాత్ బ్యాటర్లు చతికిలపడ్డారు. మధ్య ఓవర్లలో వైశాక్.. ఫిలిప్స్ (25), వాషింగ్టన్ (18)ను బోల్తా కొట్టించగా 16వ ఓవర్లో బట్లర్‌ను చాహల్ వెనక్కిపంపాడు. తెవాటియా (10ని), షారుఖ్ ఖాన్ (4) వంటి ఆటగాళ్లూ బ్యాట్ ఝుళిపించలేకపోయారు.

### సంక్షిప్త స్కోర్లు

గుజరాత్: 20 ఓవర్లకు 162/6 (గిల్ 39, బట్లర్ 38, వైశాక్ 3/34, చాహల్ 2/28); పంజాబ్: 19.1 ఓవర్లకు 165/7(కూపర్ 72ని, ప్రభ్‌సిమ్రన్ 37, ప్రసిద్ధ్ 3/29, అశోక్ 1/31)



## విజ్డెన్ ఫొటో ఆఫ్ ది ఇయర్

భారత్‌లో నిరుడు జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ సందర్భంగా.. స్టేడియంలో అభిమానులు తమ ఫోన్ టార్చ్‌లను ఆన్ చేసినప్పుడు ఆ లైట్ల వెలుగులో భారత సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ బంతిని అందుకుంటుండగా తీసిన ఫొటో ఇది. ప్రముఖ క్రికెట్ ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ మాథ్యూ లూయిస్ తీసిన ఈ చిత్రం.. 2025కు గాను 'విజ్డెన్ ఫొటోగ్రాఫ్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికైంది. లూయిస్ గతంలో 2014, 2022లోనూ ఈ అవార్డుకు ఎంపికవగా ఇది మూడోవది కావడం విశేషం.



## ప్రియ ముందంజ
## ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్

ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్ల మెరుగైన ప్రదర్శన కొనసాగుతున్నది. పోటీల రెండో రోజైన మంగళవారం జరిగిన మహిళల 60కిలోల బౌట్‌లో ప్రియ 5-0 తేడాతో రిమ్మా వోలెసెంకో(కజకిస్థాన్)పై అద్భుత విజయం సాధించింది. ఆది నుంచే తనదైన దూకుడు కనబరిచిన ప్రియ... పవర్‌ఫుల్ పంచ్‌లతో విరుచుకుపడుతూనే మరోవైపు ప్రత్యర్థికి దీటుగా బదులిస్తూ ముందుకు సాగింది. మరోవైపు పురుషుల 55కిలోల బౌట్‌లో జాదుమణిసింగ్ 2-3 తేడాతో రిమా యమగుచి(జపాన్)పై పోరాడి ఓటమిపాలయ్యాడు. ఈ విభాగంలో ప్రపంచ నంబర్‌వన్ బాక్సర్‌గా కొనసాగుతున్న యమగుచికి జాదుమణి దీటైన పోటీనిచ్చాడు.

# పీఎస్‌ఎల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం



### ఫకార్‌పై రెండు మ్యాచ్‌ల నిషేధం

లాహోర్: ఇటీవలే మొదలైన పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్)లో కలకలం రేపిన మ్యాచ్ ఫిక్సింగ్ ఉదంతంలో పాక్ క్రికెటర్ ఫకార్ జమాన్‌పై రెండు మ్యాచ్‌ల నిషేధం పడింది. మార్చి 29న గడాఫీ స్టేడియంలో కరాచీ కింగ్స్‌తో మ్యాచ్ సందర్భంగా లాహోర్ ఖలందర్స్ తరఫున ఆడుతున్న ఫకార్.. కెప్టెన్ షహీన్, పేసర్ రవూఫ్‌తో కలిసి ఉద్దేశపూర్వకంగానే బంతి ఆకారాన్ని మార్చారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఫీల్డ్ అంపైర్లు, థర్డ్, ఫోర్త్ అంపైర్‌తో పాటు మ్యాచ్ రిఫరీ రోషన్ మహానామా ఇచ్చిన నివేదిక మేరకు ఫకార్‌పై పాక్ క్రికెట్ బోర్డు చర్యలకు దిగింది. పీఎస్‌ఎల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం లెవల్-3 ఉల్లంఘన కింద ఫకార్‌పై చర్యలు తీసుకున్నట్టు పీసీబీ తెలిపింది.





## ఏం వయ్యారం రా బాబు.. కుర్రాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న దివ్య భారతి

ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. తమ అందంతో కుర్రకారుకు కిర్రెక్కించి.. డ్రీమ్ గర్ల్ అనే ట్యాగ్ ను సొంతం చేసుకున్న వారిలో దివ్య భారతి ఒకరు. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. తమ అందంతో కుర్రకారుకు కిర్రెక్కించి.. డ్రీమ్ గర్ల్ అనే ట్యాగ్ ను సొంతం చేసుకున్న వారిలో దివ్య భారతి ఒకరు. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తమిళ్ సినిమా బ్యాచిలర్ మూవీతో సినిమా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది ముద్దుగుమ్మ దివ్య భారతి.. ఈ సినిమాలో బోల్డ్ పాత్రలో కనిపించి ఆకట్టుకుంది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించింది ఈ సుందరి. దాంతో ఈ బ్యూటీకి కుర్రాళ్ళు ఫిదా అయ్యారు. ఆతర్వాత ఈ అమ్మడు వరుస సినిమాలతో బిజీ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ అలా జరగలేదు. చాలా గ్యాప్ తర్వాత జీవి ప్రకాష్ తో కలిసి కింగ్ స్టన్ అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఇక ఇప్పుడు తెలుగులో సినిమాలు చేస్తుంది ఈ అందాల తార. సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న గోట్ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది. కానీ ఈ సినిమా విడుదలకు మాత్రం నోచుకోవడం లేదు.. ఎప్పటినుంచో ఈ సినిమా షూటింగ్ జరుగుతూ ఉంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ అవుతుందని అంటున్నారు. ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో దివ్యభారతి ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గ్లామరస్ ఫొటోలతో నెటిజన్స్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది దివ్య భారతి.

## పెద్ది మరోసారి వాయిదా పడనుందా..? టెన్షన్‌లో చిన్న సినిమాలు

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ మూవీ పెద్ది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సన కాంబోలో వస్తున్న ఈ ప్రాజెక్ట్ పై భారీ హైప్ నెలకొంది. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రం పై దేశవ్యాప్తంగా అంచనాలు నెలకొన్నాయి. రామ్ చరణ్ కెరీర్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ పెద్ది. ఈ సినిమా కోసం మెగా అభిమానులంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. పెద్ది సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. గేమ్ ఛేంజర్ లాంటి డిజాస్టర్ తర్వాత చరణ్ నటిస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాలో అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఇక పెద్ది సినిమాకు బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.. ఉప్పెన సినిమాతో భారీ హిట్ అందుకున్నాడు బుచ్చిబాబు. ఉప్పెన సినిమా తర్వాత గ్యాప్ తీసుకున్న బుచ్చిబాబు ఇప్పుడు పెద్ది సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. పెద్ది సినిమాలో చరణ్ మాస్ లుక్ లో కనిపించనున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ దగ్గర నుంచి సాంగ్స్ సినిమా పై అంచనాలు పెంచాయి. ఆమె హీరోయినా.. అస్సలు వద్దు..! డైరెక్టర్‌కు మొహం మీదే చెప్పిన విజయ్ సేతుపతి పెద్ది సినిమా రిలీజ్ కోసం ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్ డేట్ వాయిదా పడుతుండటంతో ఫ్యాన్స్ నిరాశ వ్యక్తం చేస్తున్నారు. మార్చి 27న చరణ్ పుట్టినరోజున 'పెద్ది' రిలీజ్ చేస్తామని మొదట్లో వ్యక్తం చేస్తున్నారు. కానీ ఆతర్వాత సినిమాను వాయిదా వేశారు. ఏప్రిల్ 30న పెద్ది సినిమాను విడుదల చేస్తాం అని అనౌన్స్ చేశారు. చరణ్ పుట్టిన రోజున ఓ వీడియో టీజర్ ను విడుదల చేశారు.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020